ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY




మంగళవారం 21 ఏప్రిల్ 2026 | సంపుటి: 28 సంచిక: 27 | Tuesday 21 April 2026 | Vol.No 28 Issue No .27 | హైదరాబాద్ Hyderabad | ➪ పేజీలు: 12+12 | ➪ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in

## ప్రారంభానికి ఒకరోజు ముందు

- రాజస్థాన్ రిఫైనరీలో భారీ అగ్నిప్రమాదం
- నేటి ప్రధాని పర్యటనపై అనుమానం



జైపూర్,ఏప్రిల్20: రాజస్థాన్, బలోత్రా జిల్లాలోని పచ్‌పద్ర రిఫైనరీలో సోమవారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మంగళవారం భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ రిఫైనరీ ప్రారంభం కావాల్సి ఉంది. ఇలాంటి సమయంలో ఇందులో అగ్నిప్రమాదం జరిగింది. గాల్లో వందల అడుగుల ఎత్తు వరకు మిగతా2లో..



## సిఎం రేవంత్‌తో నార్వే బృందం భేటీ

హైదరాబాద్,ఏప్రిల్20: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నార్వే రాయబారి హెచ్.ఈ. మే-ఎలిన్ స్టెనర్ ప్రతినిధి బృందం కలిసింది. జూబ్లీ హిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, పెటుబడులు తదితర పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.

## 30 వరకు అజారుద్దీన్ మంత్రి పదవి

- ఈలోగా ఎమ్మెల్సీగా గవర్నర్ ఆమోదించాలి
- సిఎం వినతితో గవర్నర్ ఆమోదంస్తారా అన్న ఉత్కంఠ



హైదరాబాద్,ఏప్రిల్ 20 : గతేడాది అక్టోబర్ 31న అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. నిబంధనల ప్రకారం చట్టసభల్లో సభ్యుడు కాకుండా మంత్రి పదవి చేపడితే కచ్చితంగా ఆరు నెలల్లో ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీగా ఎన్నిక కావాల్సి మిగతా2లో..

## దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

- అధ్యక్షుడు లీ జె మ్యూంగ్‌తో ప్రధాని మోడీ



మిగతా2లో..

# కాళేశ్వరం పేరుతో కెసిఆర్ భారీ అవినీతి

- అద్భుతమైన కట్టడం అంటూ ప్రచారాలు
- లోపాలు ఉన్నాయని 2020లోనే అధికారుల వెల్లడి
- కాళేశ్వరాన్ని చూపి 2018 ఎన్నికల్లో లబ్ది
- సిబిఐ విచారణ కోరినా పట్టించుకోని కేంద్రం
- నిపుణులతో కలసి పరిశీలించిన సిఎం రేవంత్
- దీనిని పడావు పెడితే మరింత నష్టం
- రిపేర్ చేయించి నీటిని అందుబాటులోకి తెస్తాం
- అవినీతి బయట పడుతుందనే జగిత్యాల సభ
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి





జయశంకర్ భూపాలపల్లి,ఏప్రిల్20 : కాళేశ్వరం ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడ్డారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రపంచంలోనే అద్భుతమని మాజీ సీఎం కేసీఆర్ ప్రచారం చేసుకున్నారని పేర్కొన్నారు. సోమవారం మేడిగడ్డ బ్యారేజీను పరిశీలించి ఇరిగేషన్ క్యాంపు కార్యాలయంలో మంత్రులు, ఎన్డీఎస్ఏ నిపుణులు, ఇరిగేషన్ అధికారులతో సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. మేడిగడ్డ బ్యారేజీలో లోపాలు ఉన్నాయని 2020లోనే ఇంజినీర్లు చెప్పారని, వారి లేఖలను అప్పటి సీఎం, ఎల్ అండ్ టీ అధికారులు పట్టించుకోలేదని సీఎం మిగతా2లో..



## కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సిఎం

కాళేశ్వరం విస్తరణకు రేవంత్ శంకుస్థాపన

రూ.198 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం

జయశంకర్ భూపాలపల్లి,ఏప్రిల్20 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ. 198 మిగతా2లో..



## హర్మూజ్ వద్ద నౌకలకు నేవీ అడ్వైజరీ

- అనుమతి ఇచ్చే వరకు వెళ్లొద్దన్న భారత నేవీ
- రష్యా చమురు దిగుమతికి బీమా సంస్థల సేవలకు అనుమతి



న్యూఢిల్లీ,ఏప్రిల్20 : హర్మూజ్ జలసంధిలో భారత జెండాతో ప్రయాణిస్తున్న రెండు నౌకలపై ఇరాన్ బలగాలు కాల్పులు జరిపిన నేపథ్యంలో భారత పతాక నౌకలకు మన నౌకదళం అడ్వైజరీ జారీ చేసిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. లారక్ ఐలాండ్‌కు దూరంగా ఉండాలని, తమనుంచి ఆదేశాలు వచ్చిన తర్వాతే హర్మూజ్‌లో ప్రయాణించాలని నేవీ పేర్కొంది. ఆ జలసంధిని దాటేందుకు వేచి ఉన్న నౌకల భద్రతను నిర్ధారించేందుకే ఈ మిగతా2లో..

## విజయ్-సంగీత విడాకుల వ్యవహారం

- కేసు జూన్ 15కు వాయిదా వేసిన కోర్టు
- భరణంపై కోర్టు బయట బేరసారాలు
- ఎన్నికల అఫిడవిట్ ఆధారంగా భరణం డిమాండ్
- 35 కోట్లు మాత్రమే ఇస్తానన్న విజయ్



చెన్నై,ఏప్రిల్20 : కోలీవుడ్ స్టార్ హీరో, టీవీకే అధినేత విజయ్ వ్యక్తిగత జీవితం హాట్ టాపిక్ గా మారింది. ఒక వైపు రాజకీయంగా ప్రత్యర్థుల నుంచి విమర్శలు, మరోవైపు వైవాహిక బంధంలో ఒడిదుడుకులు ఇప్పుడు దళపతినిఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మిగతా2లో..

# మళ్లీ తెలంగాణ నాటి ఉద్యమ పరిస్థితులు

- పునర్నిర్మాణ మహాయజ్ఞంలో భాగస్వాములు అవుదాం
- అన్నింటా దరిద్రం తాండవిస్తోంది
- ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ మోసం
- రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు మొదలుకుని అందరికీ దగా
- యూరియా కోసం మళ్లీ క్యూలు కట్టాల్సిన దుస్థితి
- రెండేళ్లయినా ఒక్క నిర్మాణాత్మక పనిలేదు
- ప్రాజెక్టులను పడావు పెట్టారు.. కరెంట్‌కు ఎగనామం పెట్టారు
- భూకబ్జాలు..అవినీతి తాండవిస్తోంది
- జగిత్యాల సభలో కెసిఆర్ విమర్శలు

జగిత్యాల,ఏప్రిల్20 : తెలంగాణ ఉద్యమం నాటి పరిస్థితులు మళ్లీ దాపురించాయని, కాంగ్రెస్



అధికారంలోకి రాగానే సమస్యలన్నీ చుట్టుముట్టాయని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వ్యాఖ్యానించారు. తెలంగాణ పునర్నిర్మాణ మహాయజ్ఞంలో అందరూ కలసి రావాలని పిలుపుపిచ్చారు. ఏ వర్గం కూడా ఇప్పుడు సంతోషంగా లేరని అన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు మొదలుకుని అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. ప్రాజెక్టులను పడావు పెట్టారని అన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్‌లో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి చేరారని తెలిపారు. 45 ఏళ్ల నుంచి జీవన్‌రెడ్డితో తమకు స్నేహం ఉందని ప్రస్తావించారు. సోమవారం జగిత్యాలలో కేసీఆర్ పర్యటించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ సమక్ష్యంలో జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రసంగించారు. రెండేళ్లలో ఒక్క

### 20 మాసాలుగా కాంగ్రెస్‌లో మానసిక క్షోభ

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తే ఇదా శిక్ష

భావోద్వేగానికి గురయిన మాజీమంత్రి జీవన్ రెడ్డి



మిగతా2లో..

## తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు

- ప్రజలఆశలపై మట్టి కొట్టారు
- అవినీతి అక్రమాలతో నట్టేట ముంచారు
- హరీష్ రావు విమర్శలపై మండిపడ్డ మంత్రి తుమ్మల



ఖమ్మం,ఏప్రిల్20 : గత పది సంవత్సరాలు ప్రజలు తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలపై మట్టి కొట్టి మన్ను పోశారని బిఆర్ఎస్‌పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. రాజకీయ పార్టీలను మోసం చేసి, ప్రజలను వంచించి, వ్యవస్థలను దోచుకున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీల విలువలను కాదని, పూర్వీకుల మిగతా2లో..

## జపాన్‌లో భారీ భూకంపం

- రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదు
- సునామీ హెచ్చరిక జారీ



టోక్యో,ఏప్రిల్20 : జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదైంది. దీంతో సునామీ హెచ్చరిక జారీ చేశారు. భూ ప్రకంపనల తీవ్రత కారణంగా వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న టోక్యో వరకు మిగతా2లో..

## పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో అన్న క్యాంటీన్లు

- విజయవాడ పటమటలో అన్నక్యాంటీన్ ప్రారంభం
- ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రారంభించామన్న చంద్రబాబు

విజయవాడ,ఏప్రిల్20 : ప్రతి ఒక్కరి కడుపు నిండాలని.. ఎవరూ ఆకలిలో ఉండకూడదనేదే అన్న క్యాంటీన్ల ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అన్న ఎన్టీఆర్.. తిరుమలలో ప్రారంభించిన అన్నప్రసాదం కార్యక్రమం స్ఫూర్తితో ఈ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. సోమవారం విజయవాడ పటమటలో అన్న క్యాంటీన్‌ను సీఎం చంద్రబాబు దంపతులు ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పేద వారికి కేవలం దానం చేసినట్లుగా కాకుండా, వారు గౌరవ ప్రదమైన వాతావరణంలో.. శుభ్రమైన, నాణ్యమైన పౌష్టికాహారాన్ని పొందేలా చూడటమే ఈ కార్యక్రమం ప్రత్యేకత అని చెప్పారు. ?ఇక్కడ ప్రత్యేకమైన క్యాంపస్, కాంపౌండ్ వాల్, పరిశుభ్రమైన వాతావరణం ఉంటుందని పేర్కొన్నారు. కేవలం రూ. 5లకే ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటలా భోజనం అందిస్తున్నారని వివరించారు. ఆటో డ్రైవర్లు, ముఠా మిగతా2లో..



## ఎన్డీఏతోనే అభివృద్ధి సాధ్యం

- ఎంజిఆర్, ఎన్టీఆర్ మంచి మిత్రులు
- తమిళనాడు ప్రచారంలో చంద్రబాబు

కోయంబత్తూరు,ఏప్రిల్20 : ఏపీకి, తమిళనాడుకు ఎనలేని అనుబంధం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తనకున్న రాజకీయ అనుభవంలో ఎంతోమంది నాయకులను చూశానని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రం అరుదైన వ్యక్తి అని ప్రశంసించారు. దేశ గౌరవాన్నిమోదీ నిలబెట్టారని కొనియాడారు. మహిళలకు మోదీ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పుకొచ్చారు. సోమవారం తమిళనాడులోని ఎన్నికల ప్రచారంలో సీఎం మిగతా2లో..



## తెలంగాణ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

- ఫీజు గడువును 23 వరకు పొడిగించిన బోర్టు

హైదరాబాద్,ఏప్రిల్20 : తెలంగాణలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు గడువును ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించింది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరానికి చెందిన రెగ్యులర్ విద్యార్థులతో పాటు, ఫెయిలైన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయడానికి ఈనెల 23 వ తేదీ వరకు పొడిగించినట్లు తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కార్యదర్శి ఒక మిగతా2లో..

## దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

న్యూఢిల్లీ,ఏప్రిల్20 :భారత్, దక్షిణ కొరియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చారు. ఇరు దేశాల మధ్య సోమవారం పలు ఒప్పందాలు కుదిరాయి. అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో ఇది కీలక ముందడుగు అని అన్నారు. భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలు కేవలం వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాకుండా టెక్నాలజీ, రక్షణ, షిప్ బిల్డింగ్, ఎనర్జీ వంటి విభిన్న రంగాల్లో విస్తరిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. చిప్స్ నుంచి షిప్స్ వరకు, ట్యాలెంట్ నుంచి టెక్నాలజీ వరకు, ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి ఎనర్జీ వరకు.. ఇలా వివిధ రంగాల్లోని అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సుమారు 27 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యాన్ని 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రధాని తెలిపారు. ఈ సమావేశంలో పలు కీలక ఒప్పందాలు కూడా కుదిరాయి. ముఖ్యంగా పారిశ్రామిక రంగం, టెక్నాలజీ, ఎనర్జీ, క్రిటికల్ మినరల్స్ వంటి రంగాల్లో పరస్పరం సహకరించుకునేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. అలాగే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని మోదీ తెలిపారు.

## హర్మూజ్ వద్ద నౌకలకు నేవీ అడ్వైజరీ

సూచనలని. లారక్ ద్వీపం హర్మూజ్‌కు సమీపంలో ఉంటుంది. యుద్ధం ప్రారంభమైన దగ్గరి నుంచి 11 నౌకలు ఈ జలమార్గాన్ని దాటాయి. దానిని దాటిన చివరి ట్యాంకర్ దేశ్ గరిమ . అదే రోజు జగ్ అర్ణవ్, సన్మార్ హెరాల్డ్ ఈ మార్గంలో ప్రయాణిస్తుండగా.. ఇరాన్ బలగాలు కాల్పులు జరిపాయి. ఈ ఘటనను విదేశాంగశాఖ ఖండించిన సంగతి తెలిసిందే. భారత్‌లోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీని పిలిపించి ఈ ఘటనపై నిరసనను తెలియజేసింది. గతంలో తమ దేశానికి బయల్దేరిన అనేక నౌకల సురక్షిత ప్రయాణానికి ఇరాన్ సహకరించిందని ఈ సందర్భంగా గుర్తుచేసింది. ఇకపోతే భారత్‌కు చమురు సరఫరాలో ఆటంకాలు లేకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది. తాజాగా రష్యా నుంచి చమురు దిగుమతికి అవసరమైన బీమా సేవలను విస్తృతం చేయాలని నిర్ణయించింది. దీనిలోభాగంగా 11 రష్యా బీమా సంస్థలకు భారత్‌లో అనుమతులు మంజూరు చేసింది. వాస్తవానికి ఈ సంస్థలు నౌకా రవాణాలో బీమాలను అందించే పీ అండ్ ఐ క్లబ్స్ (ప్రొటెక్షన్ అండ్ ఇండెమ్నిటీ)లో మెంబర్స్ కాకపోవడం గమనార్హం. ఇరాన్-అమెరికా పోటీపడి హర్మూజ్‌ను దిగ్బంధించడంతో చమురు నౌకలు ఈ జలసంధిని దాటడం చాలా కష్టంగా మారింది. మరోవైపు రష్యాకు చెందిన చాలా చమురు నౌకలు ఈ మార్గంలో కాకుండా ఎర్ర సముద్రం మీదుగా ఆసియాలోని తమ గమ్యస్థానాలకు చేరతాయి. అందుకే భారత్ మాస్కో వైపు మొగ్గు చూపింది. వీటిల్లో గ్యాస్‌ప్రోమ్ ఇన్స్యూరెన్స్, రోస్‌గోస్‌ట్రాక్, బ్యాలెన్స్, సోగ్లాసీ, ఉగోరియా గ్రూప్, స్బెర్‌బ్యాంక్, ఏఎస్‌టీకే బీమా సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోళ్లకు గత వారం అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ కూడా అనుమతులను పొడిగించింది. ఐరోపా కేంద్రంగా పనిచేసే 'ఇంటర్నేషనల్ గ్రూప్ ఆఫ్ పీఅండ్ఐ క్లబ్స్' సంస్థే థర్డ్‌పార్టీ, పొల్యూషన్, కార్గో డ్యామేజ్ వంటివి కవర్ చేస్తూ అత్యధికంగా బీమా పాలసీలు ఇస్తాయి. ప్రపంచ సముద్ర రవాణాలో ఈ సంస్థ వాటా 87శాతం వరకు ఉంది. అమెరికా ఆంక్షలు ఉన్న నేపథ్యంలో ఈ సంస్థ రష్యా నౌకలకు బీమా పాలసీలు ఇవ్వదు.

## విజయ్-సంగీతలో విడాకుల వ్యవహారం

విజయ్ భార్య సంగీత దాఖలు చేసిన విడాకుల పిటిషన్ పై చెంగల్పట్టు కోర్టు విచారణను జూన్ 15కు వాయిదా వేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల హీట్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ పరిమాణాలు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే విజయ్ - సంగీత జంట పరస్పర అంగీకారంతో విడిపోయేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం చైన్నైలో ఇరువురి లాయర్లు కలిసి చర్చించినట్లు సమాచారం. విడిపోయేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అయితే సెటిల్ మెంట్ కింద ఎన్నికల అఫిడవిట్ లో ప్రకటించిన ఆస్తుల ఆధారంగా , తన ఇద్దరు పిల్లలు భవిష్యత్తు కోసం సుమారు రూ. 250 కోట్లు భరణం సంగీత కోరినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే విజయ్ మాత్రం సంగీతకు రూ. 35 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని సమచారం. కుమారుడు, కుమార్తె బాగోగులు తాను చూసుకుంటానని విజయ్ అన్నట్లు తెలుస్తోంది. అయితే విడాకుల వ్యవహారం కోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోదని సమాచారం.విజయ్ నుంచి విడాకుల కోసం ఈ ఏడాది ఫిబ్రవరిలో సంగీత పిటిషన్ దాఖలు చేశారు. అందులో ఆమె పేర్కొన్న అంశాలు కోలీవుడ్‌లో కలకలం రేపుతున్నాయి. విజయ్ ఒక నటితో వివాహేతర సంబంధం పెట్టుకున్నారని ఆరోపించారు. తనను మానసిక, శారీరక వేధింపులకు గురిచేశారని, కనీస ఆర్థిక స్వేచ్ఛ కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. తన కదలికలపై ఆంక్షలు విధించారని, మాటలతో తీవ్రంగా కించపరిచారని ఆమె వాపోయారు. తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. తన సొంత పార్టీ 'తమిళగ వెట్రి కళగం' ద్వారా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన విజయ్‌కు ఈ ఎన్నికలు అత్యంత కీలకం. అయితే, సరిగ్గా ఎన్నికల ప్రచార సమయంలో ఈ విడాకుల వ్యవహారం తెరపైకి రావడం ఆయనకు ప్రతికూలంగా మారుతుందా అన్న చర్చ సాగుతోంది. మరి ఈ విడాకుల వ్యవహారం రాజకీయంగా ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి మరి.

## జపాన్‌లో భారీ భూకంపం

పెద్ద భవనాలు కంపించాయి. మూడు మీటర్ల అంటే సుమారు 10 అడుగుల ఎత్తు వరకు అలలు ఎగసిపడే అవకాశం ఉందని జపాన్ వాతావరణ సంస్థ సునామీ హెచ్చరిక జారీ చేసింది. తొలి సునామీ అలలు వెంటనే ఉత్తర తీరాన్ని చేరుకోవచ్చని వాతావరణ సంస్థ తెలిపింది. సునామీ అలలు పదేపదే తాకే అవకాశం ఉందని.. హెచ్చరికను ఉపసంహరించుకునే వరకు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. సంక్షోభ నిర్వహణ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## తెలంగాణ ఇంటర్ సప్లింయెంటరీ పరీక్షలు

ప్రకటనలో తెలిపారు.2025-26 విద్యా సంవత్సరానికి గాను నిర్వహించిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షల ఫలితాలు ఈనెల 12న విడుదలయ్యాయి. కాగా ఈ పరీక్షలో ఉత్తీర్ణులై మార్కులు ఎక్కువ సాధించాలని భావించే విద్యార్థులు, ఫెయిలైన విద్యారులకు మే 13 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. మే 22 నుంచి 25 వరకు ప్రాక్టికల్స్, మే 26న ఫస్టియర్, సెకండియర్ ఇంగ్లిష్ ప్రాక్టికల్స్, 28న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష, ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష నిర్వహించనున్నారు.

## పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో అన్న క్యాంటీన్లు

కార్మికులు, రోడ్లు ఊడ్చేవారు, ఇతర సామాన్య ప్రజలకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన ఆశాబావం వ్యక్తం చేశారు. ఇస్కాన్ ఫౌండేషన్ వారు సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా చాలా రుచికరమైన, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 269 అన్న క్యాంటీన్లు పని చేస్తున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇటీవల 62 కొత్త క్యాంటీన్లను ప్రారంభించా మన్నారు. త్వరలోనే మరో 5 క్యాంటీన్లు ప్రారంభించి.. వాటి సంఖ్యను 274 కు చేర్చనున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లలో రూ.76 లక్షల వ్యయంతో మూడు పూటలా ఉచిత భోజనం అందించేందుకు ముందుకు వచ్చిన తన సతీమణి నారా భువనేశ్వరిని ఈ సందర్భంగా చంద్రబాబు అభినందనలతో ముంచెత్తారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా.. ఒక పూట భోజనం లేదా ఒక రోజు క్యాంటీన్ ఖర్చును భరించడం ద్వారా ఈ అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రజలను కోరుతున్నామన్నారు. ఇది కేవలం ప్రభుత్వం చేసే పని మాత్రమే కాకుండా, ప్రజలందరూ ఒక స్ఫూర్తితో కలిసి రావాల్సిన వేదిక ఇది అని పేర్కొన్నారు. ప్రజలను ఆదుకునే కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాల్సి ఉందన్నారు. ఇది కేవలం ఒక పూట ఆహారం అందించడంతో ముగిసిపోయేది కాకూడదని.. ?ప్రజల అభివృద్ధి కోసం దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు వెళ్లాల్సి ఉందని చెప్పారు. వారిని మనతో సమానంగా అన్ని రంగాల్లో పైకి తీసుకురావాల్సి ఉందని చెప్పారు. సమాజంలో ఉన్న ఆర్థిక అసమానత లను తగ్గించే దిశగా ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అదే నిజమైన ప్రజాస్వామ్యం, సమాజానికి స్ఫూర్తి కూడా అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అంటేనే 'అన్నపూర్ణ' అని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎవరూ కూడా ఆకలితో అలమటించ కూడదన్నారు. గత ప్రభుత్వం పేదలకు అన్నం పెట్టే 'అన్న క్యాంటీన్లను' మూసివేసిందని విమర్శించారు. భోజనం పెట్టే వారిపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయడం వారి ప్రవర్తనకు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పేదలను ఆదుకోవడానికి అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## ప్రారంభానికి ఒకరోజు ముందు

నల్లటి పొగ కమ్ముకుంది. పెద్ద సంఖ్యలో ఫైర్ ఇంజిన్లు చేరుకున్నాయి. మంటలను ఆర్పటం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. అగ్ని ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలియ రాలేదు. అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. పచ్‌పద్ర రిఫైనరీకి 2013 సెప్టెంబర్ 22వ తేదీన కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ శంకుస్థాపన చేశారు. ఆ సమయంలో అశోక్ గెహ్లాట్ రాజస్థాన్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. 37,230 కోట్ల రూపాయల వ్యయంతో ర్గి÷నైరీ పనులు మొదలయ్యాయి. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రధాని నరేంద్ర మోదీ 2018 జనవరి 16వ తేదీన ప్రాజెక్ట్ పనులను మరోసారి ప్రారంభించారు. హిందూస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్, రాజస్థాన్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టాయి. భారతదేశంలో మొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ర్గి÷నైరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ఇదే కావటం విశేషం.

## కాళేశ్వరం పేరుతో కెసిఆర్ భారీ అవినీతి

రేవంత్‌రెడ్డి అన్నారు. 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ కుప్పకూలిపోయిందని గుర్తు చేశారు. అన్నీ దాచిపెట్టి ఎన్నికల్లో లబ్ది పొందాలని ప్రయత్నించారని.. కానీ, ప్రకృతి మరొకటి తలచి బ్యారేజీ పూర్తిగా కుంగిపోవడంతో ప్రపంచానికి తెలిసిందన్నారు. మేడిగడ్డ సందర్శనకు మంత్రులతో కలిసి వెళ్లిన సీఎం.. బ్యారేజీ మరమ్మతుల కార్యాచరణపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఎల్ అండ్ టీ అతిథిగృహంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 2018 ఎన్నికల్లో కాళేశ్వరాన్ని చూపించి లబ్ది పొందారు. మేడిగడ్డ విషయంలో కేంద్రం సీబీఐ విచారణను ఇప్పటికీ ప్రారంభించలేదు. సీబీఐ విచారణ వెంటనే ప్రారంభించాలని ఇటీవలే మరోలేఖ రాశాం. రూ.1.50 లక్షల కోట్లలో రూ.లక్ష కోట్లు ఇప్పటికే కాంట్రాక్టర్లకు చెల్లించారు. రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేసే ప్రాజెక్టుతో లక్ష ఎకరాలకు కూడా నీళ్లివ్వలేదు. రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తున్న ప్రాజెక్టును చూస్తూ వదిలేయలేం. సాంకేతిక నిపుణులతో పాటు మేం పరిశీలనకు వచ్చిన రోజే కేసీఆర్ మీటింగ్ పెట్టుకున్నారు. నిజాలు తెలియకూడదనే ఇవాళ కేసీఆర్ సమావేశం ఏర్పాటు చేశారని రేవంత్‌రెడ్డి అన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల లోపాలపై ఎలా ముందుకెళ్లాలో ఓ స్పష్టత వచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సమస్యను అర్థం చేసుకోవడమే సగం పరిష్కారమని చెప్పుకొచ్చారు. సమస్యను పూర్తిగా అర్థం చేసుకున్నాకే అధికారులు పనులు ప్రారంభించాలని ఆదేశించారు. సేకరించిన శాంపిల్స్ రిజల్ట్‌కు అనుగుణంగా పనులు చేపట్టాలని సూచించారు. ఎన్డీఎస్‌ఏ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతి పనిలో ఎన్డీఎస్‌ఏ అప్రూవల్ తీసుకుని పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావును.. కాళేశ్వర్ రావు అని అప్పటి గవర్నర్ నరసింహన్‌తో చెప్పించారని ప్రస్తావించారు. కేసీఆర్ అవినీతిని ప్రకృతే గుర్తించి మొదట బయటకు తీసిందని తెలిపారు. 2023 ఎన్నికల ముందు కాళేశ్వరం కూలిపోయిందని చెప్పుకొచ్చారు. అన్ని విషయాల్లో కాళేశ్వరం విఫలమైందని ఎన్డీఎస్ఏ రిపోర్ట్ ఇచ్చిందని పేర్కొన్నారు. కాళేశ్వరంపై శాసనసభలో చర్చించి సీబీఐ విచారణకు ఆదేశించామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తొమ్మిది నెలలైనా కేంద్ర ప్రభుత్వం సీబీఐ విచారణ ఎందుకు జరిపించడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంపై తమ ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించాలని కేంద్రానికి తీర్మానం పంపిందని అన్నారు. కేసీఆర్, హరీశ్‌రావును జైల్లో వేయాలని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని కిషన్‌రెడ్డి ఆనాడు అనలేదా అని ప్రశ్నించారు. కానీ కేంద్ర ప్రభుత్వం దీనిపై నిర్లక్ష్యం వహించిందని ధ్వజమెత్తారు. అంతకుముందు సీబీఐ విచారణకు ఆదేశించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ ఇప్పటి వరకూ చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని నిలదీశారు. కాళేశ్వరం విచారణపై సీబీఐ ఎందుకు మౌనంగా ఉంది..? అని నిలదీశారు.

## మళ్లీ తెలంగాణ నాటి ఉద్యమ పరిస్థితులు

నిర్మాణాత్మక పని కూడా కాంగ్రెస్ చేపట్టలేదన్నారు. ఉద్యమనాటి పరిస్థితులు మళ్లీ దాపరించాయని, ఎరువుల బస్తాలకు మళ్లీ క్యూలో చెప్పులు పెట్టాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. కరెంట్ ఆగం అయ్యిందని, మిషన్ బగీరథ మూలన పడిందన్నారు. పెట్టిన ఇల్లులాగా ఉన్న తెలంగాణను అప్పగి÷-తే సర్వనాశనం చేశారని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పేరు ఎక్కడా ఎత్తకుండా కాంగ్రెస్ పాలనపై ధ్వజమెత్తారు. తెలంగాణ రాకముందు ఈ ప్రాంతంలో భయంకర పరిస్థితులు ఉండేవని కెసిఆర్ వ్యాఖ్యానించారు. గతంలో తెలంగాణ పదం పలకడానికే భయపడే రోజులు ఉండేవని పేర్కొన్నారు. భిన్న రాజకీయ పార్టీల వల్లే జీవన్‌రెడ్డి, తాము వేర్వేరుగా పనిచేశామని అన్నారు. జీవన్‌రెడ్డి గుండెధైర్యంతో నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.జీవన్‌రెడ్డిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని వెల్లడించారు. ఆయన ప్రజాజీవితం ఎంతోమందికి ఆదర్శమని ప్రశంసించారు. జీవన్‌రెడ్డి చేరికతో బీఆర్ఎస్‌కు ఊపు వస్తోందన్నారు.జీవన్‌రెడ్డితో కలిసి అన్నదమ్ముల్లా పనిచేస్తామని వివరించారు. బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా జీవన్‌రెడ్డికి తక్షణ బాధ్యతలు ఇస్తామని స్పష్టం చేశారు. కరీంనగరే కాదని.. చుట్టుపక్కల జిల్లాల్లోనూ జీవన్‌రెడ్డి పనిచేయాలని సూచించారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీవన్‌రెడ్డి కీలక బాధ్యతల్లో ఉంటారని పేర్కొన్నారు. తెలంగాణ పదాన్నే నిషేధించే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. మన నీళ్లు, వనరులను దోపిడీ చేశారని ధ్వజమెత్తారు. కొన్ని పార్టీల తీరుతో ఆవేశం, దు:ఖం వచ్చేదని చెప్పుకొచ్చారు. పాలమూరు లాంటి జిల్లాల్లో 90 శాతం వలసలే ఉన్నాయని ప్రస్తావించారు. గంజి కేంద్రాలు పెట్టిన అధ్వాన స్థితికి తెలంగాణను చేర్చారని తెలిపారు. కరెంట్ లేదు.. నీళ్లు లేవు.. దారుణ పరిస్థితులు ఉండేవని అన్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు చంద్రబాబు కరెంట్ ఛార్జీలు పెంచారని చెప్పారు. కరెంట్ ఛార్జీలపై నిరసన తెలిపితే బషీర్‌బాగ్‌లో కాల్చి చంపారని విమర్శించారు. బషీర్‌బాగ్ ఘటనతోనే తెలంగాణ జెండా పట్టుకుని ఉద్యమం చేశానని ప్రస్తావించారు. బక్కపలచనోడు, ఇతనితో ఏమవుతుందని హేళన చేశారని గుర్తుచేశారు. మొక్కవోని దీక్షతో తెలంగాణ మొత్తం తిరిగి ఉద్యమించానని ఉద్ఘాటించారు. మాజీ సీఎం రోశయ్య 14ఈ జీవో తెస్తే ఉద్యోగ గర్జన చేపట్టామని ప్రస్తావించారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అంటూ దీక్ష చేపట్టానని తెలిపారు. తన దీక్షతో పార్లమెంట్ అల్లకల్లోలమైందని అన్నారు. మాజీ కేంద్రమంత్రి చిదంబరం వచ్చి తెలంగాణ ఇస్తామని ప్రకటన చేశారని తెలిపారు. ఆంధ్రోళ్ల ఒత్తిడితో మళ్లీ అడ్డంపడితే పోరాడామని చెప్పుకొచ్చారు. తెలంగాణ వచ్చాక అందరినీ కలుపుకుని ప్రణాళికతో ముందుకెళ్లామని అన్నారు. కాకతీయ రాజుల పేరుతో చెరువులు బాగుచేసుకున్నామని తెలిపారు. పదేళ్లలో ఎన్ని చేశామో మీరే చూశారని ప్రస్తావించారు. మిషన్ భగీరథ పూర్తికాకపోతే ఓట్లు వేయొద్దని అసెంబ్లీలోనే చెప్పానని అన్నారు. ఐదేళ్లలోనే మిషన్ భగీరథ పూర్తిచేసి మంచినీళ్లు ఇచ్చామని వ్యాఖ్యానించారు. ఇప్పుడు మిషన్ భగీరథకు ఏం రోగం పుట్టింది? అని ప్రశ్నించారు. ఇప్పుడు మిషన్ భగీరథ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ చావాలి అంటూ ఇప్పుడు మాట్లాడుతున్నారని అన్నారు. తాను విమర్శించే వారు వెయ్యి జన్మలెత్తినా తాను చావనని తెలిపారు. పిల్లి శాపాలకు ఉట్లు తెగుతాయా అని ఎద్దేవా చేశారు. చావాలంటూ మీరు శాపాలు పెడితే తాను చస్తానా? అని ప్రశ్నించారు. చివరి శ్వాస ఉన్నంతవరకు పనిచేస్తానని స్పష్టం చేశారు. ఇప్పుడు తెలంగాణలో కరెంట్ వస్తోందా? అని ప్రశ్నించారు. పంటపొలాలు ఎండిపోయి ప్రజలు ఏడుస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఓట్లు వేసేటప్పుడు ఉల్టాపల్టా కావొద్దని అప్పుడే చెప్పానని ప్రస్తావించారు. వీళ్లు రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్ అంటారని చెప్పానని అన్నారు. ఒక్కసారే వెయ్యాల్సిన రైతుబంధును ఒక్కో ఎకరానికి ఒకసారి ఇస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో మేం ఒకేసారి రైతుబంధు వేసేవాళ్లమని చెప్పుకొచ్చారు. వీళ్లు నోటికొచ్చిన మాటలు.. ఇష్టమొచ్చిన కథలు చెప్పారని అన్నారు. వీళ్ల మాటలు నమ్మి ప్రజలు మోసపోయారని.. ఇప్పుడు గోస పడుతున్నారని చెప్పారు. 1.7 శాతం ఓట్ల తేడాతోనే మనం ఓడిపోయామని ప్రస్తావించారు. మనవాళ్లు అటూ ఇటూ దూకినా తాను ఎక్కడా మాట్లాడలేదని అన్నారు.

## 20 మాసాలుగా కాంగ్రెస్‌లో మానసిక క్షోభ

క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఇన్నేళ్లు కాంగ్రెస్ పార్టీలో కొనసాగానని మాజీ మంతంరి జీవన్ రెడ్డి తెలిపారు. కానీ 20 మాసాలు నా ఉసురుపోసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతకాలం ఈ మానసిక క్షోభ భరించాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ బలోపేతానికి నాలుగు దశబ్దాలు పోరాడితే చివరకు దక్కింది ఏంటి.. నా జీవితం చివరి దశలో ఈ మానసిక్ష క్షోభ ఏంటని జీవన్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. ఈ సమయంలో కేసీఆర్ నాకు చెయ్యిందించి అండగా ఉన్నారని తెలిపారు. జగిత్యాలలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. నా ప్రజా జీవితంలో ఇది ఒక మలుపుగా భావిస్తున్నానని రెడ్డి తెలిపారు. మీ అందరి అండదండలతో ఈ స్థాయికి ఎదిగానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చూపెట్టిన వివక్షతో బీఆర్ఎస్ పార్టీలో చేరానని స్పష్టం చేశారు. నేనేదో ఆశించి పార్టీ మారలేదని స్పష్టం చేశారు. నాలుగు దశాబ్దాల్లో ఎన్నో పదవులు చూశానని అన్నారు. రాష్ట్రానికి పట్టిన శని వీడాలని ఉద్దేశంతోనే పార్టీలో చేరానని చెప్పారు.

## కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సిఎం

కోట్లతో చేపట్టబోయే ఆలయ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి , మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ పనులపై ఈ పర్యటనలో ఆయన ప్రధానంగా దృష్టి సారించారు. కాళేశ్వరం చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. రేవంత్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఆలయ ప్రాంగణంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ చేశారు. భక్తుల సౌకర్యార్థం కాళేశ్వరం క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వం సూచనప్రాయంగా వెల్లడించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ తిదితరులు పాల్గొన్నారు. ఆలయ దర్శనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా మేడిగడ్డ బ్యారేజ్ వద్దకు చేరుకున్నారు. గత కొంతకాలంగా వివాదాస్పదంగా మారిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు, ప్రస్తుత స్థితిగతులు , పునరుద్ధరణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బ్యారేజ్ మరమ్మత్తులు ఎంతవరకు వచ్చాయి, వర్షాకాలం లోపు చేపట్టాల్సిన రక్షణ చర్యల గురించి ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గత ప్రభుత్వంపై విమర్శలు చేసిన నేపథ్యంలో, స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డను సందర్శించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రాజెక్టు భద్రత , భవిష్యత్తు కార్యాచరణపై ఈ పర్యటన ద్వారా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. సీఎం పర్యటన దృష్ట్యా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు , ఉన్నతాధికారులు ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.

## ఎన్డీఏతోనే అభివృద్ధి సాధ్యం

చంద్రబాబు పాల్గొన్నారు. థల్లి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి నగేష్ తరపున ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీఎం తమిళంలో ప్రసంగాన్ని ప్రారంభించారు. తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు చెప్పారు. తన పుట్టినరోజున ఇక్కడకు వచ్చానని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. పుట్టిన రోజున ఇక్కడికి వచ్చానంటే ప్రాధాన్యం అర్థం చేసుకోవాలని అన్నారు. తమిళనాడులో ఈసారి జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి నాయకులను ప్రజలు గెలిపించాలని కోరారు. తమిళభాషకు ఎంతో ప్రాధాన్యం ఉందని ఉద్ఘాటించారు. మనందరికీ మదరాసు రాజధానిగా పరిపాలన కొనసాగిందని తెలిపారు. తమిళ ప్రజలంటే క్రమశిక్షణ, శ్రమ కలిగిన వారు.. వారి విజయానికి అదే సూత్రమని చెప్పారు. ఎంతోమంది ప్రముఖులు, చరిత్రకారులు తమిళనాడు వారు ఉన్నారని ప్రస్తావించారు. దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ ద్రవిడ భాషలను ప్రోత్సహించారని చెప్పుకొచ్చారు. ద్రవిడ యూనివర్సిటీని ప్రారంభించారని ప్రస్తావించారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ కూడా తమిళనాడులోనే జీవించారని.. తనకు పెళ్లి జరిగింది కూడా తమిళనాడులోనేనని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ఎన్టీఆర్, ఎంజీఆర్‌లు చాలా దగ్గరి స్నేహితులని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. వారిద్దరూ కలిసి తమిళనాడుకు నీళ్లు తీసుకురావడానికి తెలుగు గంగ ప్రారంభించారని గుర్తుచేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమిళనాడులోని కోయంబత్తూరులో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల తరఫున ప్రచారం నిర్వహించారు. నదుల అనుసంధానంతో దేశానికి నీటి భద్రత వస్తుంది. భవిష్యత్తులో అన్నీ కుదిరితే గోదావరి-కృష్ణ- కావేరి నదులు అనుసంధానం కావాలి. ప్రధాని నరేంద్ర మోదీ ద్వారానే ఇది సాధ్యమవుతుంది. తమిళుల ప్రయోజనాలు పట్టని పార్టీలు మనకొద్దు. తమిళనాడు అభివృద్ధి, దేశ ప్రగతి కోరుకునేది.. ఎన్డీయే మాత్రమే అని చంద్రబాబు అన్నారు.

## తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు

మాట పక్కన పెట్టి అహంకారంతో, దౌర్జన్యంతో పాలన చేశారని మంత్రి అన్నారు. ఒక్కొక్కరిపై వందల కేసులు పెట్టి, కబ్జా కోరులు కబ్జా చేసిన స్థలంలో మీటింగ్ పెట్టి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని తుమ్మల వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌లో కాళేశ్వరరావు అనే హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారం లో ఉందని, ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో మాజీ మంత్రి మాట్లాడుతున్నారని విమర్శించారు. టీఆర్ఎస్‌లో గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవమానాలతో ఆయన మానసిక స్థితి సరిగా లేదన్నారు. హరీశ్ రావు మానసిక వేదనతో బాధపడుతున్నారని, అది దౌర్భాగ్యమో లేక మరేదైనా కావచ్చని మంత్రి అన్నారు. ఆయనకు ఒక్కటే పని.. ఎక్కడికి వెళ్లినా ఒకే ఆవు కథ, ఒకే రికార్డింగ్ క్యాసెట్ వినిపించడమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదవి పోయిన బాధలో, అస్తిత్వంతో టీఆర్ఎస్ నాయకులు ఇతర పార్టీలను విమర్శిస్తున్నారని తుమ్మల తెలిపారు. 'మీ అహంకారంతో రాష్ట్రంలో వ్యవస్థలను సర్వనాశనం చేశారు. మీరు, మీ కుటుంబం, మీ తాబేదారులు రాష్ట్రాన్ని దోచుకున్నారు' అని ఆరోపించారు. ప్రజలు అధికారానికి దూరం పెట్టినా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. సీతారామ సాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ లేదన్నారు. 'సీతారామ నా రాజకీయ ఆకాంక్ష.. నా జీవిత లక్ష్యం' అని స్పష్టం చేశారు. పూజ్యులు రాజశేఖర్ రెడ్డి దుమ్ముగూడెం పేరుతో పనులు చేపట్టారని.. ఆయన మరణానంతరం ఆగిపోయిందని చెప్పారు. కేంద్రం, సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా రూ.8 వేల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బ్యాలెన్స్ రిజర్వాయర్ ఉండాలంటే కాదని.. గోదావరినే రిజర్వాయర్‌గా చూపించారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ చేపట్టిన ప్రాజెక్ట్ డిజైన్ లోపభూయిష్టంతో, కమిషన్ల కోసం అవసరమైన పనులు మాత్రమే చేపట్టారని మంత్రి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వంద కోట్లతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లో నింపామన్నారు. సత్తుపల్లి టన్నెల్‌కు రేవంత్ రెడ్డి రూ.1500 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. కనీసం హెడ్ వర్క్స్ లిఫ్ట్ కూడా బీఆర్ఎస్ పూర్తి చేయలేకపోయిందని.. వారి నిర్వాకంతో జూలూరుపాడు టన్నెల్‌కు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకురావాల్సి వస్తోందని చెప్పారు. ఎన్నికల ముందు వందల పనులకు శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేశారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి పెద్ద మనస్సుతో ఆ పనులన్నీ పూర్తి చేయిస్తున్నారని వివరించారు. హరీశ్ హెల్త్ మినిస్టర్‌గా తన పోర్ట్‌ఫోలియోలో సీఎం రిలీఫ్ ఫండ్ దండుకున్నారని, చివరకు దళిత బంధు కూడా దోచుకున్నారని ఆరోపించారు. 'మీ దోపిడీ, అవినీతిని గుర్తించి ప్రజలు మీకు చరమగీతం పాడారు. బతికి ఉండగా మీరు అధికారంలోకి రారు' అని స్పష్టం చేశారు. 'హరీశ్‌కు అక్కడ టీఆర్ఎస్‌లో స్థానం లేదు. మొన్న వరంగల్ మీటింగ్‌లో కూడా నిన్ను పక్కన పెట్టారు. కనీసం నీ ఫోటో కూడా వరంగల్‌లో లేదు. కాళేశ్వరరావు పేరు పెట్టుకున్న నీకు కాళేశ్వరం ప్రారంభోత్స వానికి కనీసం పిలుపు లేదు. అక్కడ నీకు చోటు లేదు. రెండేళ్ల క్రితం మంత్రివర్గంలో నీ పేరు లేదని గుర్తు చేశారు. రుణ మాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ చరిత్ర సృష్టించారని మంత్రి తుమ్మల వెల్లడించారు. 21 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు. రుణ మాఫీపై విమర్శలు చేసే హక్కు హరీశ్‌కు లేదన్నారు. భారతదేశంలో రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. కబ్జాలు, కమిషన్ల గురించి బీఆర్ఎస్‌కు తెలిసినంత ఏ పార్టీకి తెలియదన్నారు. సిద్దిపేటలో ఆరు నెలల్లో అత్యాధునిక టెక్నాలజీతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించామని చెప్పారు. భవిష్యత్తులో కూడా తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తామని తెలిపారు. అవినీతి పరుల విమర్శలు, శాపనార్థాలు పట్టించుకోమని స్పష్టం చేశారు. రెండేళ్ల పాలనలో అసాధ్యాన్ని సుసాధ్యం చేశామని, రాష్ట్రంలో అన్ని వర్గాలు, అన్ని జాతులకు న్యాయం చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## 30 వరకు అజారుద్దీన్ మంత్రి పదవి

ఉంటుంది. అజారుద్దీన్‌కు ఈ నెల 30తో ఆ గడువు ముగుస్తుంది. ఈలోగా ఆయన ఎమ్మెల్సీ కాకపోతే మంత్రి పదవికి రాజీనామా చేయక తప్పదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ముందు హడావిడిగా ఆయనను కేబినెట్‌లోకి తీసుకున్నారు. ప్రస్తుతం గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీ పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిపై గత బీఆర్ఎస్ నుంచి వివాదాలు కొనసాగుతున్నాయి . కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కోదండరాం, అమీర్ అలీఖాన్ పేర్లను మంత్రివర్గం సిఫార్సు చేసింది. దీన్ని బీఆర్ఎస్ నేతలు న్యాయస్థానంలో సవాల్ చేశారు. ఇద్దరి ఎమ్మెల్సీ పదవులను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఆ తర్వాత మంత్రివర్గం అమీర్ అలీఖాన్ స్థానంలో అజారుద్దీన్ పేరును చేర్చి.. మళ్లీ కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫార్సు చేసింది కానీ, విషయం న్యాయస్థానంలో ఉండటంతో వారు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయలేదు. తెలంగాణలో ఎమ్మెల్సీల ఎంపికకు తమ ఉత్తర్వులు అడ్డుకావని ఇటీవల సుప్రీంకోర్టు చెప్పిన నేపథ్యంలో.. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న ఎమ్మెల్సీ ఫైల్ క్లియరెన్స్ కోసం సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌ను కలిసినట్టు సమాచారం. వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించాలని కోరారు. ఈ వారం, పదిరోజుల్లో గవర్నర్ ఆమోదిస్తే అజారుద్దీన్ మంత్రిగా ఉంటారు. లేదంటే మళ్లీ మాజీ కాక తప్పదు. గవర్నర్ కోర్టులో ఇప్పుడు బాల్ ఉంది. ఇద్దరు ఎమ్మెల్సీల్లో కోదండరాం పేరును ఆమోదించేందుకు గవర్నర్ సానుకూలత వ్యక్తం చేసినట్టు తెలిసింది. అజారుద్దీన్ విషయంలో సందిగ్ధంలో ఉన్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై ఏసీబీ కేసు నమోదైందని, మూడు ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయని గవర్నర్ కార్యాలయం గుర్తించినట్టు తెలిసింది. రూ.3.8కోట్ల ఆర్థిక అవకతవకల మీద ఈడీ విచారణ ఎదుర్కొని, ఇదే కేసులో ఆయనపై చార్జ్‌షీట్ ఉన్నదని గుర్తించినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో ఫైల్‌ను న్యాయసమీక్షకు పంపినట్టు తెలిసింది. న్యాయనిపుణుల సలహా మేరకు తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం. రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్‌ను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేసేందుకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా అభ్యంతరం వ్యక్తం చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ఆర్థిక అవకతవకల కేసులో ఈడీ విచారణ ఎదుర్కొన్న నేపథ్యంలో ఆయన్ను నేరుగా ఎమ్మెల్సీగా ఆమోదించేందుకు అంగీకరించలేదని తెలిసింది. న్యాయనిపుణుల సలహా తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని గవర్నర్ తేల్చిచెప్పినట్టు తెలిసింది. అజారుద్దీన్‌కు మరో 10రోజులే డెడ్‌లైన్ ఉన్నది. ఆయన మంత్రిగా కొనసాగాలంటే ఈలోగా ఎమ్మెల్సీ కావాల్సిన అనివార్యత ఏర్పడింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం గవర్నర్‌తో భేటీ అయ్యారు. గవర్నర్ కోటాలో ముద్దసాని కోదండరాంరెడ్డి, మహ్మద్ అజారుద్దీన్ పేర్లను సిఫార్సు చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం ఇప్పటికే గవర్నర్‌కు పంపింది. ఈ ఇద్దరు పేర్లను ఆమోదించాల్సిందిగా రేవంత్‌రెడ్డి గవర్నర్‌ను అభ్యర్థించారు. గవర్నర్ తీసుకునే నిర్ణయంతో ఈ ఇద్దరి భవితవ్యం ఆధారపడి ఉంది..

## ఇళ్ల గణన ప్రక్రియలో భాగంగా ప్రతి అంశం పై అవగాహన కలిగి ఉండాలి


### జిల్లా కలెక్టర్: హరిత



అసిఫాబాద్ ( విజన్ ఆంధ్ర )ఏప్రిల్: 20 ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు ఇళ్ల గణన ప్రక్రియలో భాగంగా ప్రతి అంశం పై అవగాహన కలిగి వుండాలని కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరి బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన జనాభ గణన మొదటి విడత ఇళ్ల గణన కార్యక్రమములో భాగంగా ఎన్యూమరేటర్లు, సూపెరవైజర్లు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హరిత హాజరయ్యారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జనాభ గణన 2027 లో భాగంగా మొదటి విడత మె- 11 నుండి జిల్లాలో ఇళ్ల గణన కార్యక్రమము చేపట్టడం జరుగుతుందని, ఇళ్ల గణన ప్రక్రియలో భాగంగా ఇంటి యజమాని నుండి తీసుకోవలసిన వివరాలపై ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు, ప్రతి అంశం పై అవగాహన కలిగి వుండాలన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇళ్ల గణన ప్రక్రియను చేపట్టాలన్నారు. హౌసింగ్ బ్లాక్ పై పూర్తి అవగాహన ఉండాలన్నారు.ఈ కార్యక్రమములో ఎన్యూమరేటర్లు, సూపెరవైజర్లు, ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల గణన ప్రక్రియలో భాగంగా ప్రతి అంశం పై అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్: హరిత



విజన్ ఆంధ్ర ఆసిఫాబాద్ ఏప్రిల్: 20 ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు ఇళ్ల గణన ప్రక్రియలో భాగంగా ప్రతి అంశం పై అవగాహన కలిగి వుండాలని కొమురం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరి బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన జనాభ గణన మొదటి విడత ఇళ్ల గణన కార్యక్రమములో భాగంగా ఎన్యూమరేటర్లు, సూపెరవైజర్లు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హరిత హాజరయ్యారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జనాభ గణన 2027 లో భాగంగా మొదటి విడత మె- 11 నుండి జిల్లాలో ఇళ్ల గణన కార్యక్రమము చేపట్టడం జరుగుతుందని, ఇళ్ల గణన ప్రక్రియలో భాగంగా ఇంటి యజమాని నుండి తీసుకోవలసిన వివరాలపై ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు, ప్రతి అంశం పై అవగాహన కలిగి వుండాలన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇళ్ల గణన ప్రక్రియను చేపట్టాలన్నారు. హౌసింగ్ బ్లాక్ పై పూర్తి అవగాహన ఉండాలన్నారు.ఈ కార్యక్రమములో ఎన్యూమరేటర్లు, సూపెరవైజర్లు, ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి శ్రీ భసవేశ్వర గారి చరిత్రను భావితరాలకు అందించాలి

### జిల్లా కలెక్టర్: హరిత



విజన్ ఆంధ్ర ఆసిఫాబాద్ ఏప్రిల్:20 మహర్షి శ్రీ భసవేశ్వరుడి జీవిత చరిత్రను భావితరాల వారికి అందించాలని కొమురం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అద్వర్యంలో ఏర్పాటు చేసిన మహర్షి శ్రీ భసవేశ్వర జయంతి కార్యక్రమానికి ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్ ఇరుకుల్లా మంగ, గారితో కలిసి కలెక్టర్ హరిత శ్రీ మహర్షి భసవేశ్వర చిత్ర పటానికి పులా మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహర్షి భసవేశ్వరుడు 12 వ శతాబ్దపు గొప్ప భారతీయ తత్వ వేత్త కవి, సంఘ సంస్కర్త లింగాయత్ స్థాపకుడని కలెక్టర్ అన్నారు. సమాజంలో కుల వివక్షత వార్ల బేదాలు లింగ వివక్షకులకు వ్యతిరేకంగా పోరాడిన అభ్యుదయ వాదీ అన్నారు. సమానత్వం ప్రేమ భక్తీ బోదిస్తూ కుల వ్యవస్థ పై తీవ్రంగా పోరాటం చేశారన్నారు. అయనను విశ్వగురు అని కుడా పిలుస్తారని తెలిపారు. అలాంటి మహనీయుల చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకొని భావితరాల వారికి అందించాలన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 91 ఫిర్యాదులు



నిజామాబాద్, ఏప్రిల్ 20 : (విజన్ ఆంధ్ర )ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 91 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, బోధన్ ఏసీపీ. శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యోగ సాధనతో ఆరోగ్యం సురక్షితం

**దీర్ఘకాల వ్యాధులకు సైడ్ ఎఫెక్ట్స్ లేని చికిత్స యోగాసనాలు పలు అనారోగ్య సమస్యలకు చక్కని పరిష్కారం**

**ఆరోగ్యాన్ని మెరుగు పరిచే దివ్య ఔషధం జీవామృతం**

**యోగాసనాల నైపుణ్య గురువులు క్యాసాని అనంతయ్య నారాయణ రాథోడ్**



వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 19 ( విజన్ ఆంధ్ర ) : ఆరోగ్యానికి రక్షణ కవచంలా యోగాసనాలు పనిచేస్తాయని యోగాసనాల నైపుణ్య గురువులు క్యాసాని అనంతయ్య నారాయణ రాథోడ్ అన్నారు. యాంత్రిక జీవన పోరాటంలో మనిషి తన ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం లేదని వారు తెలిపారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల ఆర్యవైశ్య కళ్యాణ మండపం ( కోడిగుడ్డు బావికి ఎదురుగా ) లో ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు యోగా సాధన ఉచిత శిక్షణ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు రకాల అనారోగ్య రుగ్మతలకు చక్కని చికిత్స యోగ సాధననే విరుగుడుగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. దీర్ఘకాల వ్యాధులకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం పూట యోగాసనాలు సాధన చేస్తే క్రమక్రమంగా వ్యాధులు నయమవుతాయని చెప్పారు. యోగాసనాలు ప్రారంభించే ముందు సూక్ష్మ వ్యాయామం చేయాల్సి ఉంటుందని అన్నారు. సూక్ష్మ వ్యాయామములో తాడాసన్ వృక్షాసన్ అర్ధ కటి చక్రాసన పాదహస్తాసన త్రికోణాసన సూర్య నమస్కారాలు భుజంగాసన ధనురాసనం ఉత్త అనుపాదాసన భవనముక్తాసన మరకత నౌకాసన వంటి ఆసనాలు చేయాలి. ఈ ఆసనాలు చేయడం వల్ల మనిషికి ఏ విధమైన అనారోగ్యం రాకుండా ఉంటుంది. కావున ఎక్కువ శాతం ఎవరికైనా ఏదైనా ఇబ్బంది ఉన్నట్లయితే ఏ రకమైన ఇబ్బంది ఉన్న వాళ్ళు ఏ ఏ ఆసనాలు ఎక్కువ చేయాలన్న విషయాలను నైపుణ్య యోగ గురువులు వివరిస్తారు. ఆ ఆసనాలు వాళ్ళు చేస్తూ ఉంటారు. ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దివ్య ఔషధంలా జీవాహారం పనిచేస్తుంది. జీవాహారం ( అమృత ఆహారం )కాకర కీర అరటిపండు ద్రాక్ష బెల్లం తర్బూజ కర్బూజ బీట్రూట్ పల్లి మొలకెత్తిన పెసలు చెనిగలు మొక్కజొన్న జామ కొబ్బరి బొప్పాయి ఖర్జూర ముల్లంగి నల్ల కుసుమ విత్తనాలు గుమ్మడి విత్తనాలు కర్బూజ విత్తనాలు దానిమ్మ గింజలు తీసుకుంటే ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుంది. యోగశిక్షణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యోగశిక్షణార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వారసత్వ సంపద దినోత్సవం

**-ఏలేశ్వరపు చలపతి శాస్త్రిని సన్మానించిన దామోదర్ గుప్త, కె.వి.రమణారావు**




హైదరాబాద్, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర) : ప్రపంచ వారసత్వ సంపద పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మానవ సమాజంపై ఉందని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. రవీంద్రభారతి ప్రధాన వేదికపై జై జవాన్ జై కిసాన్ జై కళాకార్ సాంస్కృతిక సంస్థ, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ నిర్వహణలో జయహో భారత్ పేరిట 'ప్రపంచ వారసత్వ సంపద దినోత్సవం'తో పాటు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సంగీత, నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో ఆకట్టు కొన్నాయి. నృత్య గురువులు దివ్య భారతి మైథిలి దినకరన్ దండు శ్రీనివాస్, సౌందర్య, ఛాయ చంద్రిక, డింపుల్ షిర్కే, దండు ఉషశ్రీ, టాక్వాండో మాస్టర్ బోడ శ్రీనివాస్, అశోక్ దిరిషనపు, ఇందు తదితరుల శిష్య బృందాల నృత్యాలు, సంగీత గురువులు ప్రసన్న కారంచేటి, ఓలేటి సృజన, జి.అశోక్ తదితర శిష్య బృందాల నృత్య గాన ప్రదర్శనలతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. ప్రముఖ నాట్య గురువు చలపతి శాస్త్రి మాట్లాడుతూ నేటి తరం పిల్లలు నృత్యంలో సంగీతంలో కానీ చూస్తే ఉంటే సులువుగా అవగాహన చేసుకుంటున్నారని చెప్పారు. అధ్యక్షత వహించిన సంస్థ అధ్యక్షులు లయన్ డాక్టర్ కే.వి.రమణా రావు మాట్లాడుతూ కార్యక్రమంలో నృత్య సంగీత ప్రదర్శన వేసిన వారు అందరూ భారత్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదు అయ్యారని తెలిపారు. వేదికపై సయ్యద్ ఆశ్ర ఫాతిమ, ప్రొ.డా. స్నేహ, నల్ల నల్లమల్లారెడ్డి విద్యా సంస్థలు, సంఖ్యా శాస్త్ర వేత్త దైవజ్ఞ శర్మ , వ్యాఖ్యాత అడ్ల సతీశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. గురువు చలపతి శాస్త్రిని ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు అతిథులు ఘనంగా సత్కరించారు.

# ఖమ్మంలో ఘనంగా మేధావుల సదస్సు



ఖమ్మం,ఏప్రిల్ 20.( విజన్ ఆంధ్ర ఖమ్మం నగరంలోని ఐఎంఏ ( హాల్ లో ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో 'మేధావుల సదస్సు' ఘనంగా జరిగింది. జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ మహా సభకు డాక్టర్ కొప్పు కాంతి కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సకల జనుల సంక్షేమం కోసం అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయడంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్వతంత్ర భారతానికి ఒక విశిష్టమైన రాజ్యాంగం అవసరమైనప్పుడు విదేశాల నుంచి మేధావులను తీసుకురావాలని నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ భావించారని, అయితే మహాత్మా గాంధీ సూచనతో ఆ బాధ్యతను అంబేద్కర్‌కు అప్పగించారని గుర్తుచేశారు. ఎన్నో దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, దేశంలోని అన్ని వర్గాలకు, మతాలకు, కులాలకు సమాన హక్కులు కల్పిస్తూ అద్భుతమైన రాజ్యాంగాన్ని ఆయన దేశానికి అందించారని కొనియాడారు. కానీ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను తీవ్రంగా అవమానించిందని, పార్లమెంట్ తలుపులు మూసివేసి ఆయనను చట్టసభల్లో అడుగుపెట్టకుండా అడ్డుకోవడంతో పాటు ఎన్నికల్లో కుట్రపూరితంగా ఓడించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ దళితుల పాలిట పచ్చగడ్డిలో పసిరిక పాము లాంటిదని ఆయన అభివర్ణించారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ కేవలం తమ ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే వాడుకుందని, చరిత్రలో ఆయనకు దక్కాల్సిన 5 దక్కకుండా చేసిందని విమర్శించారు.ఈ సందర్భంగా ఇతర వక్తలు సదస్సును కొనసాగిస్తూ.. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని, ఆయన ఎదుర్కొన్న వివక్షను సభికులకు సోదాహరణంగా వివరించారు. సమాజంలో మహిళలకు సమాన హక్కులు కల్పించే ఉద్దేశ్యంతో అంబేద్కర్ ప్రతిపాదించిన హిందూ కోడ్ బిల్లుకు నాటి కాంగ్రెస్ నాయకుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైందని, దానికి మనస్తాపం చెందే ఆయన తన మంత్రి పదవికి రాజీనామా చేశారని నాయకులు గుర్తుచేశారు. ఒక వర్గానికే పరిమితం చేయాలని చూసిన కుట్రలను ఛేదిస్తూ, యావత్ భారతదేశానికీ, అన్ని వర్గాల ప్రజలకు ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రమే అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నిజమైన పాలన అందిస్తోందని నేతలు స్పష్టం చేశారు. రెండు వేల పద్నాలుగులో మోదీ ప్రధాని అయిన నాటి నుంచి దళిత, బడుగు బలహీన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం ఎన్నో అద్భుతమైన పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని కొనియాడారు. అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించిన పంచ తీర్థాలను అభివృద్ధి చేయడంతో పాటు, ఎంతో మంది మరుగున పడిన దళిత, బహుజన వీరుల చరిత్రను దేశానికి పరిచయం చేసిన ఘనత కేవలం భారతీయ జనతా పార్టీకే దక్కుతుందని ప్రశంసించారు. దళితుల అభ్యున్నతి కోసం నిస్వార్థంగా పనిచేసే ఏకైక పార్టీ బీజేపీ అని ఉద్ఘాటించారు.ఈ అద్భుతమైన సదస్సులో భాగంగా సమాజ నిర్మాణంలో విశేష కృషి చేస్తున్న పలువురిని నాయకులు ఘనంగా సత్కరించారు. అత్యున్నత విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ వర్గానికి చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులను, మేధావులను వేదికపై ప్రత్యేకంగా సన్మానించారు.

# ప్రజావాణి ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్: హరిత



విజన్ ఆంధ్ర ఆసిఫాబాద్ ఏప్రిల్:20 ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి కలెక్టర్ హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. అనంతరం అర్జిదారుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. జైనూర్ మండలం ధభోలి గ్రామానికి చెందిన మెస్రం మారు బాయి తనకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరి గురించి ధరఖాస్తు. పెంచికల పేట మండలం పోర్మేటి సర్దారోజి తమ గ్రామానికి ఇంటర్నెట్ సేవలు అందే విదంగా చర్యలు తీసుకొనుట గురించి. రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన పుస్తం పూజిత ఇందిరమ్మ ఇళ్ళ లిస్టు మూడు లో వున్నా పేరును, లిస్టు ఒకటి కు మార్చుట గురించి ధరఖాస్తు. లింగాపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రాథోడ్ కృష్ణ తనకు చెందిన లావుని పట్టా భూమిలో వ్యవసాయం చేయుటకు బోర్ వెల్ మరియు విద్యుత్తు సౌకర్యం కల్పించుట గురించి ధరఖాస్తు. దహేగాం మండలం చౌక లగ్గాం గ్రామానికి చెందిన మానేపెల్లి అమృత తనకు మంజురైన ఇందిరమ్మ ఇళ్ళ మంజూరి ప్రోసిడింగ్ గురించి ధరఖాస్తు. బెజ్జూర్ మండలం సలుగుపల్లి గ్రామానికి చెందిన దుర్గం కౌసల్య తనకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరి గురించి ధరఖాస్తు. వాంకిడి మండలం చౌపన్ గూడ గ్రామానికి చెందిన అత్రం అన్నిగ తమ గ్రామములో గల విద్యుత్తు జంపర్ ప్రజలకు అసౌకర్యంగా ఉన్నందున సరి చేయుట గురించి ధరఖాస్తు. ఈ ప్రజావాణిలో అధికారులు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# హుండీ నీ మాయం చేసిన వ్యక్తి పై పిర్యాదు

అనంతగిరి, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర):దేవాలయంలో హుండీ నీ మాయం చేసిన సంఘటన మండల పరిధిలోని గొంద్రియాల గ్రామంలో చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో గ్రామంలోని ఉమామహేశ్వర దేవాలయంలో పురాతన హుండీనీ గుర్తు తెలియని వ్యక్తులు మాయం చేశారు. ఈ విషయంపై గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. హుండీ అపహరించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు. ఈ క్రమంలోనే సోమవారం వారుజిల్లా ఎండోమెంట్ సహాయ కమిషనర్ కు దరఖాస్తు రూపంలో ఫిర్యాదు చేశారు. గ్రామంలోని ఉమామహేశ్వర దేవస్థానంలో పూజా సామాగ్రి అయిన తాంబూలం ,చెంబు తో పాటు దేవుని హుండీ నీ ఆ దేవాలయ కమిటీ మెంబర్ గా ఉన్న ఓ వ్యక్తి అమ్ముకున్నాడని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై సంబంధిత వ్యక్తిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ఆ లేఖలో పేర్కొన్నారు.

## ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు



ఖమ్మం, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర)ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ పి. శ్రీనివాస్ రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు.చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన రాయల గోవింద రావు పీఎం ఉపాధి కల్పన పథకం క్రింద ఈడిపి ట్రైనింగ్ అందుబాటులో లేకపోవడం ఆన్లైన్ పోర్టల్ లోపల లోన్ ప్రాసెస్ ఆలస్యం అవుతున్న విషయం గురించి ఫిర్యాదు అందించగా కే.వి.ఐ.బి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కొణిజెర్ల మండలం చిన్న గోపతీ గ్రామానికి చెందిన జి. ప్రసాద్ రావు తనకు సర్వే నెంబర్ 131 లో 39 గుంటల భూమి ఉందని, 19.5 గుంటల భూమి పట్టా పాస్ పుస్తకం ఉందని, మిగిలిన 19.5 గుంటల భూమి పట్టా పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం అల్లిపురం గ్రామానికి చెందిన ఎస్కే హుస్సేన్ తనకు 4 సంవత్సరాల క్రితం పక్షవాతం వచ్చిందని , తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డిఆర్డిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు

## వేసవి తీవ్రత దృష్ట్యా చలి వెంద్రాలు ఏర్పాటు చేయాలి


### జిల్లా కలెక్టర్: హరిత



అసిఫాబాద్ (విజన్ ఆంధ్ర) ఏప్రిల్:20 జిల్లాలో ఎండల తీవ్రత వళ్ళ బాట సారులకు ప్రజలకు చలివేంద్రాల ఏర్పాటు ద్వారా తాత్కాలిక ఉపశమనం కలుగుతుందని కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన చలి వేశీద్రమును ఆసుపత్రి సుపరిండేంట్ ప్రవీణ్ తో కలిసి కలెక్టర్ ప్రారంబించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు రోగులకు చలి వేశీద్రము ద్వారా శుద్ధ జలాన్ని అందించి ప్రజల దాహార్తిని తీర్చాలని నిర్వాహకులకు సూచించారు. అదే విధంగా ఆర్ టి సి బస్టాండ్ ఏరియాలలో సంబందిత అధికారులు చలి వేశీద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.
ఈ కార్యక్రమములో వైద్యులు, సిబ్బంది ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

### జిల్లా కలెక్టర్: హరిత



అసిఫాబాద్ (విజన్ ఆంధ్ర) ఏప్రిల్: 20 వేసవి కాలం దృష్ట్యా మారుమూల గ్రామాల ప్రజలకు త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మిషన్ భగిరథ జిల్లా కార్యాలయం పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. హాజరు రిజిస్టరు పరిశీలించి అధికారులు, ఉద్యోగులు సమయ పాలన పాటించి ప్రజలకు మేలైన సేవలు అందించాలన్నారు. ఈ సందర్భశీగ కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సీజన్ దృష్ట్యా మారుమూల గ్రామాలకు మిషన్ భగిరథ నీరు అందించాలన్నారు. ఎక్కడైన నీళ్ళ సరఫరాలలో జాప్యం జరిగితే వెంటనే ఇంజినీరింగ్ అధికారులు,మరమ్మత్తులు చేపట్టి వెంటనే నీరు అందించాలన్నారు. నీరు సరఫరా కాని చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో పని చేసి త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా సమిష్టితో పని చేయాలన్నారు.
ఈ కార్యక్రమములో మిషన్ భగిరథ ఈ ఈ సిద్దిక్ మిషన్ భాగిరథ, పంచాయతి రాజ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల పరికరాల అందజేసిన ములుగు ఎస్సై



ములుగు ఏప్రిల్ 20;విజన్ ఆంధ్ర ప్రతినిధిసోమవారం ములుగు మండల పోలీస్ స్టేషన్ పరిధి సర్వపురం గ్రామపంచాయతీ బోడ రామయ్య గడ్డ గుత్తి కోయ గుంపును ములుగు ఎస్సై ఉపేందర్ రావు సందర్శించి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గాలు సూచించి యువతకు వాలీ బాల్ ఇట్లు, పండ్లు పంపిణీ చేశారు.

# కలెక్టరేట్లో ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 20,(విజన్ ఆంధ్రా); జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బసవేశ్వర చిత్రపటానికి అదనపు కలెక్టర్ లు, అధికారులతో కలిసి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ, నాటి కాలంలోనే సమాజంలో అసమానతలను తొలగించి, సమానత్వాన్ని సాధించేందుకు బసవేశ్వర మహారాజ్ ఎంతగానో కృషి చేశారని తెలిపారు. మహిళల హక్కుల కోసం, మహిళ వివక్షత నిర్మూలన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి బసవేశ్వర మహారాజ్ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బసవేశ్వర మహారాజ్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు శ్రీనివాస్, మోహన్ సింగ్, పలువురు సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 130 కోట్లతో మెడికల్ కాలేజీ వసతి గృహ నిర్మాణానికి భూమి పూజ చేసిన

## ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



గద్వాల ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని దౌదర పల్లి సమీపంలో 130 కోట్ల వ్యవంతో మెడికల్ కాలేజీ వసతి గృహం ( హాస్టల్) నిర్మాణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యే కి కాంట్రాక్టర్స్ శాలువా కప్పి పుష్పగుచ్ఛమం ఇచ్చిన ఘనంగా సత్కరించారు.మెడికల్ కాలేజీ వసతి గృహం హాస్టల్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగద్వాల నియోజకవర్గంలో దౌదర పల్లి సమీప ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉన్నది కావున ఈ ప్రాంతంలో నర్సింగ్ కాలేజీ మెడికల్ కాలేజ్ నిర్మాణం చేయడం జరుగుతుంది. మెడికల్ హబ్బ్‌గా ఏర్పాటు చేయడం జరిగింది.గద్వాలలో సరైన వైద్య సదుపాయాలు లేకపోవడంతో ఈ ప్రాంతంలోని ప్రజలు కర్నూలు, హైదరాబాద్ వంటి పట్టణాలకు వెళ్లి చికిత్సలు పొందడం జరుగుతుందని, భవిష్యత్తులో గద్వాలలోనే ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా అన్ని రకాల వైద్య కు సంబంధించిన చికిత్సను అన్ని వ్యాధులకు సంబంధించిన ఆపరేషన్స్ చేసే విధంగా అవి టెక్నాలజీతో కార్పొరేటర్స్ స్థాయిలో అన్ని రకాల వైద్య సదుపాయాలు నిర్మాణం చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.మెడికల్ కాలేజీ వసతి గృహంలో అన్ని రకాల సదుపాయాలతో ఏర్పాటు చేయాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులో తీసుకురావాలని కాంట్రాక్టర్ సూచించారు. అదేవిధంగా త్వరలోనే సీఎం, వైద్యార్థశాఖ మంత్రులచే మెడికల్ కాలేజీ భూమి పూజ నర్సింగ్ కాలేజీ ప్రారంభోత్సవం చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు.మెడికల్ కాలేజీ తో పాటు పీజీ కళాశాల కూడా ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేస్తానని అని తెలపారు. మెడికల్ కాలేజీ వసతి గృహం హాస్టల్ నిర్మాణానికి కృషి చేసిన సీఎం కి, రాష్ట్ర మంత్రివర్యులకు గద్వాల ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, సిబ్బంది, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



గద్వాల ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర)ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా ఐడిఓసి సమావేశపు మందిరంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు తో కలిసి ఆయన ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ వారం వివిధ సమస్యలపై మొత్తం 83 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణిలో మన జిల్లాకు సంబంధించి మొత్తం 111 ఆర్జీలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని కూడా వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట ఏప్రిల్ 20:(విజన్ ఆంధ్ర)బసవేశ్వరుడి ఆశయాలను అనుసరించి సమాజంలో సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. సోమవారం, సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మా బసవేశ్వరుడు 12వ శతాబ్దంలో సమాజంలో ఉన్న కుల వ్యవస్థ, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వం, న్యాయం, ధర్మం వంటి విలువలను ప్రచారం చేసిన మహనీయుడు అని కొనియాడారు. నేటి సమాజంలో చదువు గొప్పతనాన్ని గుర్తించి ప్రజల్లోకి చదువు తీసుకెళ్లాలన్న ఆలోచనతో పాటల, రచనల ద్వారా చైతన్యం కలిగించారన్నారు. ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. లింగ, బలిజ కమ్యూనిటీ కోసం అవసరమైన భూమిని కేటాయించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ మనుషులంతా ఒక్కటేనని, కులాలు, ఉపకులాలు లేవన్న మహాత్మా బసవేశ్వరుని సందేశం ఆచరణీయమని అన్నారు.ప్రతి ఒక్కరూ బసవేశ్వరుని ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు.అనంతరం



అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, కార్యదర్శులు, అధ్యక్షులు, తదితరులు ఆయన చిత్రపటానికి అంజలి ఘటించి, నివాళులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు సర్వోత్తమ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి నరసింహ, తహసీల్దార్ కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, టీఎన్జీవోస్ జిల్లా సెక్రెటరీ దున్న శ్యామ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలి, , మున్సిపల్ కౌన్సిలర్లు, వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షుడు వల్లెం శేఖర్, వీరశైవ లింగాయత్ లింగ బలిజ కులస్తులు, బిసి వెల్ఫేర్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నూతన శాఖను ప్రారంభించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర)వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో హసన్ పర్తిలో నూతన డీసీసీ బ్యాంక్ శాఖను స్థానిక శాసనసభ్యులు కే.ఆర్ నాగరాజు తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికే అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఆ దిశగా డీసీసీ బ్యాంక్ రైతులకు ఆర్థికంగా తోడ్పడుతూ తమ వంతు బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తున్నందుకు ఎంపీ అభినందనలు తెలిపారు.వరంగల్ జిల్లాలో ఇప్పటివరకు రూ.727 కోట్ల రుణాలు, అలాగే ఇతర విభాగాల ద్వారా రూ.2.8 కోట్ల పంట రుణాలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ లక్ష్యాలను ఇంకా పెంచాల్సిన అవసరం ఉందని, రైతులు ముందుకు వచ్చి వ్యవసాయ పరికరాల కొనుగోలుకు కూడా రుణాలను వినియోగించుకోవాలని ఎంపీ డా.కడియం కావ్య సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన పెరుగుతోందని తెలిపారు. వ్యవసాయ భూముల తనఖా ఆధారంగా విద్యార్థులకు రూ.50 లక్షల వరకు విద్యా రుణాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే బంగారు ఆభరణాలపై రూ.541 కోట్ల రుణాలు మంజూరు చేయడం బ్యాంక్‌పై ప్రజల నమ్మకాన్ని చూపిస్తోందన్నారు.హసన్ పర్తి శాఖలో త్వరలో మల్టీ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించి రైతులకు మరింత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో డీసీసీ బ్యాంక్ ముందంజలో ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ ) అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, డిసిసి బ్యాంకు సీఈవో వాజీర్ సుల్తాన్, పిఎసిఎస్ హసన్ పర్తి పి ఐ సి జగన్ మోహన్ రావు, కిసాన్ సెల్ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, నాబార్డ్ డీడీఎం చైతన్య రవి, ఇతర అగ్రికల్చర్ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థుల నైపుణ్యాల మెరుగుదల లక్ష్యంగా విద్య బోధన సాగాలి

## "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" సంక్షేమ వారోత్సవాలను విజయవంతంగా కొనసాగించాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 20,(విజన్ ఆంధ్రా); ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థుల నైపుణ్యాలు పెరిగేలా విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా, సారంగాపూర్ మండలంలోని స్వర్ణ గ్రామంలో గల ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని వంటగదిని పరిశీలించారు. వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. స్టోర్ రూమ్ తనిఖీ చేశారు. ఫుడ్ కమిటీ లో సభ్యులుగా ఉన్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ, వారికి అందిస్తున్న భోజనం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాల ముడిసరుకుల గడువు వివరాలు పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఆహార పదార్థాల గడువు తేదీ రిజిస్టర్లలో తప్పనిసరి నమోదు చేసి, ఎప్పటికప్పుడు పరిశీలించుకుంటూ ఉండాలన్నారు. తరగతి గదిలో విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. వారికి అందుతున్న విద్య గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారితో పాఠాలు చదివిపించారు. క్రమశిక్షణతో చదువుకుంటూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి విషయంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" లో భాగంగా వసతి గృహాల్లో సంక్షేమ



వారోత్సవాలు సమర్థవంతంగా చేపట్టాలని వివరించారు. అవసరమైన చిన్న చిన్న రిపేర్లకు సంబంధించిన పనులు చేపట్టాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.అనంతరం గ్రామంలోని లబ్ధిదారురాలు సుల్తానా కు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నందున లబ్ధిదారు కుటుంబ సభ్యులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. తనకు ఇందిరమ్మ ఇంటిని కట్టించినందుకు ప్రభుత్వానికి లబ్ధిదారురాలు కృతజ్ఞతలు తెలిపారు. తన సొంత ఇంటి కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న, డిటిడిఓ అంబాజీ, తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మికాంత రావు, ఎంపీఓ అజీజ్ ఖాన్, గ్రామ సర్పంచ్ మల్లేష్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 20,(విజన్ ఆంధ్రా); ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంక్షేమ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అధికారి సంక్షేమ వసతి గృహాల్లో నిర్వహించే సంక్షేమ వారోత్సవాల్లో పాల్గొనాలని తెలిపారు. అనంతరం ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ డే-2026 కు సంబంధించి వారోత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బసవేశ్వరుని బోధనలు అనుసరణీయం

## అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు



గద్వాల ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర)కుల, మత, లింగ భేదాలను తీవ్రంగా వ్యతిరేకించి సమాజంలో స్త్రీలకు సమాన హక్కులు ఉండాలని నినదించిన బసవేశ్వరుని బోధనలు అనుసరణీయమని అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు అన్నారు.విశ్వగురు బసవేశ్వరుని జయంతిని పురస్కరించుకొని సోమవారం గద్వాల ఐడిఓసి వద్ద బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి అధికారులు, వీరశైవ సంఘం నేతలు పూలమాలలు వేసి పూజలు చేశారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ పాల్కురికి సోమనాథుడు బసవ పురాణం ద్వారా కర్ణాటకకు చెందిన బసవన్న జీవితాన్ని తెలుగులో ప్రసిద్ధి చేశారన్నారు. బసవన్న తన వచన సాహిత్యంతో ప్రజలందరిని కులమతాలకతీతంగా ఏకం చేశారన్నారు. ఆయన బోధనలలోని సమదృష్టి ఎందరినో ఆకర్షించిందని, సూక్ష్మమైన తత్వం సులువుగా బోధపడేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, వీరశైవ సంఘం నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు



గద్వాల ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర)సంక్షేమ వసతి గృహాలను సంబంధిత సిబ్బంది శుభ్రంగా ఉంచుకుంటేనే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటారని అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 20 నుంచి 26 వరకు సంక్షేమ వారోత్సవాల నేపథ్యంలో అదనపు కలెక్టర్ సోమవారం గద్వాలలోని బీసీ బాలికల సంక్షేమ వసతిగృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వసతిగృహంలోని వంటశాలను, స్నానపు గదులు, మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు. వండిన ఆహార పదార్థాలను పరిశీలించి విద్యార్థులకు ఎప్పటికప్పుడు రుచికరమైన వంటలను వండించి పెట్టాలన్నారు. వసతి గృహ వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యం బాగుంటుందని పేర్కొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ వారికి కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రస్తుతం అక్కడ కల్పించిన సౌకర్యాల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ అధికారులను అభినందించారు. వసతిగృహ విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా ఇలాగే ఎల్లప్పుడూ సజావుగా నిర్వహించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టరు వార్డెన్ కు, అక్కడి సిబ్బందికి సూచించారు.ఈ పర్యటనలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత , వసతి గృహ వార్డెన్ ప్రమీల, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి



నిజామాబాద్, ఏప్రిల్ 20 :( విజన్ ఆంధ్ర) శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాలను సోమవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో నిర్వహించిన ఈ వేడుకలలో ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. మహాత్మా బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం మహనీయుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. కుల, మత, లింగ, వర్గ, వర్ణ భేదాలకు వ్యతిరేకంగా బసవేశ్వర చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. అందుకే ఆయనను విశ్వ గురువుగా, గొప్ప దార్శనికుడిగా, సంస్కారవాదిగా ప్రపంచం కీర్తిస్తుందని గుర్తు చేశారు. మహనీయుల ఆలోచన విధానాలతో నేడు మనమంతా ముందుకు సాగితే సమాజం సత్వర అభివృద్ధి సాధించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. వీరశైవ సమాజ్ ప్రతినిధులు మాట్లాడుతూ, రుద్రభూమి ఏర్పాటు గురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి నర్సయ్య, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వీరశైవ సమాజ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి బస్వరాజ్, ప్రతినిధులు ససిద్ధి రాములు, రాజు, సంతోష్, నాగరాజు, సదాశివ్, కాశీనాథ్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మే 1 నుంచి టి టి సి వేసవి శిక్షణా కోర్సు

కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర) టెక్నికల్ టీచర్స్ సర్టిఫికేట్ 42 రోజుల వేసవి శిక్షణా కోర్సు మే 1 నుండి జూన్ 11 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి బి. నాగలక్ష్మి తెలిపారు. ఈ శిక్షణ హైదరాబాద్, హనుమకొండ, నిజామాబాద్, నల్గొండ, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కోర్సులో చేరదలచిన అభ్యర్థులు 01.07.2025 నాటికి 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని, పదవ తరగతి ఉత్తీర్ణతతో పాటు లోయర్ గ్రేడ్ టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (TCC) ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ www.bse.telangana.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, అడ్మిషన్ కార్డు ఫీజు రూ.500 చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. దరఖాస్తుల స్వీకరణ ఏప్రిల్ 18 నుండి 29 వరకు కొనసాగుతుందని వెల్లడించారు.ఇతర రాష్ట్రాల అభ్యర్థులు ఈ కోర్సులో చేరాలంటే ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్, తెలంగాణ, హైదరాబాద్ నుండి ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుందని సూచించారు.మరిన్ని వివరాలకు సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారులను సంప్రదించాలని, అవసరమైతే అసిస్టెంట్ కమిషనర్ మాధవరావును 99890 27943 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

# బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త



సంగారెడ్డి,విజన్ ఆంధ్ర బ్యూరో ( ఏప్రిల్ 20) విశ్వగురు, మహాత్మ బసవేశ్వర 893 వ జయంతి సందర్భంగా సోమవారం నాడు సంగారెడ్డి విద్యుత్ కార్యాలయంలో జరిగిన బసవ జయంతి పూజా కార్యక్రమంలో ఇండస్ట్రియల్ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొని బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త, దార్శనికుడు, కవి, రాజనీతిజ్ఞుడుగా అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. వారి బోధనలు, ఆశయాలు ఆచరణీయమన్నారు. . ప్రతి వ్యక్తి తన కష్టార్జితం తో జీవించాలని, శ్రమకు గౌరవం ఇవ్వాలని వారు చాటి చెప్పారని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాలు ముందుకు తీసుకుపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు, సర్కిల్ ఎస్ ఇ ఆర్ సుధీర్ కుమార్ ,డిఇ టెక్నికల్ శ్రీనివాస్ ఎం మహేష్ ఏడిఇ కన్స్ట్రక్షన్ టి.శ్రీకాంత్ ఏడిఇ సివిల్, బీసీ సంక్షేమ శాఖ ప్రభు గౌడ్ మల్లికార్జున్ పాటిల్ కార్యవర్గం రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం గౌరవ అధ్యక్షులు సంగమేశ్వర్ రాజేశ్వర్ స్వామి శివకుమార్ ఈశ్వరప్ప వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు అధ్యక్ష కార్యదర్శులు మహిళా అధ్యక్షురాలు కార్యదర్శులు అందరూ భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# పాఠశాలలు, వసతి గృహాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

## గిరివాణి, ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్,ఐటీడీఏ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్



ములుగు ఏప్రిల్ 20;విజన్ ఆంధ్ర ప్రతినిధిసోమవారం: ఐటీడీఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో ప్రజావాణి – గిరిజాణి గిరిజన దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను స్వయంగా కలెక్టర్‌కు అందించారు. జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమానికి 96, ప్రజావాణి కార్యక్రమానికి 26, మొత్తం 122 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు పాఠశాలలు, వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం వాటిని పర్యవేక్షించి, క్షేత్రస్థాయి పరిస్థితులపై సమగ్ర నివేదికను రూపొందించాలని సూచించారు. వంటశాలలు, స్టోర్ రూమ్, క్యాంపస్ పరిసరాలు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి లాంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలను వెంటనే అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సి. హెచ్. మహేందర్ జి, ఏపీవో వసంతరావు, ఆర్డీఓ వెంకటేష్, డీడీ జనార్దన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ విద్యాసంస్థ నకిలీలు

## ఫోర్జరీ పత్రాలతో లీజు గడువు పొడిగింపుకు యత్నం

## చర్యలు తీసుకోవాలని భవన యజమాని డిమాండ్



బోడుప్పల్,ఏప్రిల్ 20(విజన్ ఆంధ్ర) :బోడుప్పల్‌లోని నారాయణ విద్యాసంస్థలకు చెందిన పాఠశాల భవనం లీజు వివాదం తీవ్రంగా ముదిరి భవన యాజమానులు పాఠశాలకు తాళంవేశారు .పాఠశాల భవనం లీజు ఒప్పందాన్ని ఫోర్జరీ చేసి గడువు పెంచుకున్నారనే ఆరోపణలతో భవన యజమానులు సంచలన వ్యాఖ్యలు చేశారు.మరోవైపు స్కూల్ యాజమాన్యం కోర్టు ఆర్డర్ ఉందని చెబుతూ తమ వైఖరిని సమర్థించుకుంటోంది. స్థానికంగా ఈ ఘటనపై చర్చనీయాంశంగా మారింది.ఈ సందర్భంగా భవన యజమానులు పన్నాల బాల్ రెడ్డి, బాల్ చందర్ రెడ్డి మాట్లాడుతూ 2015లో తమ భవనాన్ని నారాయణ పాఠశాలకు 10 సంవత్సరాలపాటు రిజిస్టర్ లీజ్ డీడ్ ద్వారా ఇచ్చినట్లు తెలిపారు. లీజు గడువు ముగియనున్న నేపథ్యంలో 8 నెలల ముందే భవనం ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వామని పేర్కొన్నారు. అయితే యాజమాన్యం మరింత సమయం కోరినా తాము అంగీకరించలేదని చెప్పారు.ఇదే సమయంలో, గతంలో కుదుర్చుకున్న ఒప్పంద పత్రాన్ని ఫోర్జరీ చేసి లీజు గడువు పెంచుకున్నట్లు చూపిస్తూ అధికార వ్యవస్థను తప్పుదోవ పట్టించారని తీవ్ర ఆరోపణలు చేశారు. నకిలీ సంతకాలతో పత్రాలు తయారు చేశారని ఆరోపిస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గతంలోనే పోలీసులను ఆశ్రయించామని తెలిపారు.ఏమి తెల్చలేదన్నారు.ఈ విషయమై నారాయణ స్కూల్ యాజమాన్యం కోర్టును ఆశ్రయించడంతో నకిలీ పత్రాలని మేడ్చల్ కోర్టు కొట్టివేసిందని తెలిపారు.జిల్లా పరిధిలో లేని కోర్టు ద్వారా తమకు అనుకూలంగా కోర్టు ఆదేశాలు తీసుకవచ్చారని వెల్లడించింది.దీనిపై నారాయణ యాజమాన్యం కోర్టు పరిధిలో ఉన్న అంశాన్ని బయట వేదికలపై వక్రీకరించడం తగదని పేర్కొంది"పాఠశాలలో చదువుతున్న వందలాది మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోవాలి. ఒక్కసారిగా భవనం ఖాళీ చేయమంటే పిల్లల చదువుకు అంతరాయం కలుగుతుంది" అని యాజమాన్యం పేర్కొంది.ఈ వ్యవహారంపై స్పందించిన మేడిపల్లి సీఐ మాట్లాడుతూ గతంలో ఇచ్చిన ఫిర్యాదును,ప్రస్తుత నారాయణ పాఠశాల ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించి దర్యాప్తు చేపడుతున్నామని, నిజానిజాలు వెలికితీసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మంగళవారం మంగపేట మండలంలో ప్రజా దర్బార్ కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు ఏప్రిల్ 20;విజన్ ఆంధ్ర ప్రతినిధిమంగపేట :మండలం మల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఉదయం 9 గంటలకు, మంగపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 10:30 గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కార మార్గం చూపడానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో మంగపేట మండలంలోని మల్లూరు, మంగపేట గ్రామాలలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, రెండు గ్రామాల పరిధిలోని ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ, డిఎఫ్ఓ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, ఆర్డీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల ఇంజనీరింగ్ ఉన్నత అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.


# టెక్నీషియన్లను వెంటనే విధుల్లోకి చేర్చుకోవాలి



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర)యం జి యం హాస్పిటల్ లో ఇటీవల తొలగించిన 12 మంది ల్యాబ్ టెక్నీషియన్స్ మరియు బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్‌ను వెంటనే విధుల్లోకి పునర్నియమించాలని డిమాండ్ చేస్తూ, ఐ యన్ టీ యూ సి –3194 స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ బత్తిని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో సూపరింటెండెంట్ డా . హరీష్ చంద్రా రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా. హరీష్ చంద్రా రెడ్డి సానుకూలంగా స్పందించి, సమస్యను పరిశీలించి సంబంధిత టెక్నీషియన్స్‌కు న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యం జి యం కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొడిపాక కార్తీక్ సగర్‌తో పాటు నాయకులు బిక్షపతి, విజేందర్, గౌతమ్, రవి, నవీన్, సూర్య, రమేష్, దావూద్, సరిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ డీసీ వివాదం చుట్టు వసూళ్లే ప్రధాన కారణమా ?

## అధికారుల అంతులేని అవినీతి




నిజామాబాద్ ఏప్రిల్20:( విజన్ ఆంధ్ర)ఎక్సైజ్ శాఖలో ఇటీవల కలకలం రేపిన డీసీ వ్యవహారం కొత్త మలుపులు తిరుగుతుంది. కింది స్థాయి అధికారుల మామూళ్లను కట్టడి చేయడంలో డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి పూర్తిగా విఫలమయ్యారన్న ప్రధాన ఆరోపణలు ప్రస్తుతం ఎక్సైజ్ శాఖను కుదిపేస్తుంది. అంతేకాకుండా డీసీ పైన భారీగా మామూళ్ల వసూలు ఆరోపణలు రావడంతో ఎక్సైజ్ కమిషనర్ హరి కిరణ్ తీవ్రస్థాయిలో మందలించినట్లు తెలుస్తోంది. ఈ బండారం బయటపడకుండా ఉండేందుకే డీసీ కొత్త నాటకానికి తెర లేపారన్న ప్రచారం ఎక్సైజ్ శాఖలో జోరుగా సాగుతుంది. ఇటీవల ఓ అధికారి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్ద మొత్తంలో వసూలు చేసిన దానిపై సిబ్బంది ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్న విషయం కమిషనర్ కు వెళ్లడంతో ఆయన మందలించినట్లు సమాచారం.నిజామాబాద్ అబ్కారీ శాఖలో వసూల్ రాజా ఉదశీతం ఆ శాఖలో కలకలం రేపింది. ఎక్సైజ్ శాఖలో ఓ అధికారి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలలోని వైన్స్ ల నుండి లక్షల రూపాయల వరకు వసూలు చేసినట్లు తెలుస్తుంది. ప్రతి ఆరు నెలలకు ఒకసారి మద్యం షాపుల నుండి వసూలు చేసిన మామూళ్ల నుండి కిందిస్థాయి సిబ్బందికి ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఈసారి సదరు అధికారి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని 150 వైన్స్ ల నుండి 20వేల చొప్పున వసూలు చేసినట్లు ఆ శాఖలో ప్రచారం జరుగుతుంది. అలా వసూలు చేసిన దాంట్లో సింహభాగం అధికారి తన వద్ద ఉంచుకొని మిగిలిన దానిని కింది స్థాయి సిబ్బందికి పంచడం ఆనవాయితీగా వస్తుంది. కానీ సదరు అధికారి వసూలు చేసిన మామూళ్ల ను సిబ్బందికి పంచకుండా తప్పించుకుని తిరగడంతో కిందిస్థాయి సిబ్బంది అధికారిపై డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. డీసీకి ఫిర్యాదు చేసిన విషయం మామూళ్లు వసూలు చేసిన అధికారికి తెలియడంతో ఫిర్యాదు చేసిన వారిని స్వయంగా పిలిపించుకొని వసూలు చేసిన మామూళ్లలో వారికి రావలసిన సొమ్మును ముట్ట చెప్పినట్లు సమాచారం. . మామూళ్ల విషయమై కిందిస్థాయి సిబ్బంది ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో ఈ విషయం కమిషనర్ వరకు వెళ్లినట్లు సమాచారం. దీంతో ఆయన డీ సీ పై సీరియస్ అయినట్లు తెలుస్తుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖలోని కొందరు అధికారులు అదే పనిగా భారీ మొత్తంలో వసూలు చేస్తున్న విషయాలపై డీసీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పాటు, ఎక్సైజ్ శాఖ పరువు తీస్తున్న కొందరు కిందిస్థాయి సిబ్బందిని సైతం కట్టడి చేయడంలో డిప్యూటీ కమిషనర్ పై పూర్తిగా విఫలం చెందారని కమిషనర్ కు శాఖకు సంబంధించిన వారే ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది.సదరు అధికారి గతంలోనూ రామడుగు గ్రామంలో ఓ కల్లు వ్యాపారిని పట్టుకొని అతని నుండి 30 వేల రూపాయలు లంచం తీసుకొని ఆల్ప్రా జోలం తో పాటు వదిలేసినట్లు అప్పట్లో ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదులు అందిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కనీసం విచారణ కూడా జరపలేదన్న విమర్శలు అప్పట్లో వ్యక్తమయ్యాయి. దీంతోపాటు తరచుగా బెల్ట్ షాప్ ల నుండి మామూళ్లు వసుళ్ళకు పాల్పడుతున్న దానిపై కూడా ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న అపవాదును డీసీ మూట కట్టుకున్నారు. అంతేకాకుండా డీసీ సైతం భారీగా మామూళ్ళు దండుకున్నారన్న విషయం బయటపడకుండా ఉండేందుకే రాజీనామ అస్త్రాన్ని ప్రయోగించినట్లు ఎక్సైజ్ శాఖలో ప్రచారం జరుగుతుంది. ఎక్సైజ్ శాఖ లో కొందరు అధికారులు అవినీతిలో ఆరితేరిపోయారు. ఇటీవల బిచ్కుంద ఎక్సైజ్ సీఐ 2 లక్షల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసిపికి చిక్కడం వారి అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

# యశోద వారిచే ఊపిరితిత్తుల సమస్యలపై అవగాహన సదస్సు




.హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19 ( విజన్ ఆంధ్ర ) : యశోద హైటెక్ సిటీ యాజమాన్యం ఆధ్వర్యంలో హంటర్ రోడ్ లోని కోడం కన్వెన్షన్ హాల్లో వరంగల్ జిల్లాలో పనిచేస్తున్నటువంటి వైద్యులకు ఊపిరితిత్తుల అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో జిల్లా వ్యాప్తంగా సుమారు 310 మంది యువ డాక్టర్లు హాజరై ఊపిరితిత్తులకు సంబంధించి వివిధ రకాల సమస్యల గురించి నిపుణుల చేత సమస్యలను నివృత్తి చేసుకున్నారు.ఈ సదస్సు హైటెక్ సిటీ పల్మనాజీ విభాగం ఆధ్వర్యంలో స్పెషలిస్ట్ ఎం.నాగార్జున వివిధ అంశాల గురించి వివరించారు. తెలంగాణలో మొట్టమొదటిసారిగా వరంగల్ కేంద్రంగా ఊపిరితిత్తుల సమస్యల గురించి వివిధ టెక్నాలజీ ఉపయోగించి,వైద్య పరీక్షలు చేసే విధానాన్ని వివరించడం జరిగిందన్నారు. వివిధ కంపెనీలకు చెందిన టెక్నాలజీని ఉపయోగించి ఊపిరితిత్తులకు సంబంధించి సుమారు పది రకాల యంత్రాలను, ఈ సదస్సులో ఊపిరితిత్తుల పని విధానం, వాటి చికిత్స తదితర విషయాల గురించి వివరించారు. పూర్వకాలంలో ఊపిరితిత్తుల సమస్య పొగ తాగే వారికి మాత్రమే ఉండేదని అపోహ ఉండేదని, ప్రస్తుతం ఆహారపు అలవాట్లు జీవన విధానాలను బట్టి వయో బేదం, లింగబేదం లేకుండా అందరికీ ఈ సమస్య ఉత్పన అవుతుందన్నారు. ప్రతి సంవత్సరం ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న రోగుల సంఖ్య పెరుగుతుందే గాని తగ్గడం లేదన్నారు. కొత్త టెక్నాలజీని ఉపయోగించి ఊపిరితిత్తుల సమస్యలను ఏఐ ద్వారా గుర్తించి చికిత్స అందించనున్నామన్నారు. ఈ సదస్సులో ఎంజీఎం ఆసుపత్రి వైద్యుడు, అనస్తీసియా స్పెషలిస్ట్ డాక్టర్ హనుమంతరావు పాల్గొని పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతీక్, ఐసియు విభాగం వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట ఏప్రిల్ 20:(విజన్ ఆంధ్ర)మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ లలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు.. సోమవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో జిల్లాలో సూర్యాపేట, కోదాడ, తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ లలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం క్వింటా రూ. 2400 మద్దతు ధర కల్పిస్తుందని, మార్కెట్ లలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో పంటను అమ్మి మద్దతు ధర పొందాలన్నారు..బయట నుండి ధాన్యం రాకుండా పటిష్ట భద్రతఇతర రాష్ట్రాల నుండి జిల్లాకు ధాన్యం రాకుండా బార్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి పటిష్ట భద్రత ఏర్పాటు చేశామన్నారు. పోలీస్, సివిల్ సప్లయ్, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా పని చేస్తూ బయట నుండి ధాన్యం రాకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి అందిస్తున్న బోనస్ తెలంగాణ రైతులు పొందేలా బయట నుండి ధాన్యం రాకుండా ఆదేశాలు జారీ చేశామని, ధాన్యం వస్తున్నట్లు సమాచారం అందిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు..జిల్లాలో 340 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, దాదాపు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.. జిల్లా, మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలలో సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు..రైతులకు రూ. 5 లకే నాణ్యమైన భోజనంసూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో రైతుల కోసం ఏర్పాటు చేసిన రూ. 5/– ల భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.. హరే రామ, హరే కృష్ణ ఫౌండేషన్ సౌజన్యంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రూ. 5/– అన్నపూర్ణ భోజనాన్ని కలెక్టర్ ప్రారంభించి రైతులకు స్వయంగా వడ్డించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దూరం నుండి పంటను అమ్ముకునేందుకు వస్తున్న రైతులకు మంచి క్వాలిటీ భోజనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. అన్నం, కూర, పప్పు, పచ్చడితో రైతులకు నాణ్యత భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని, సీజన్ సమయంలో భోజనం తో పాటు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టిఫిన్ ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ బాలకృష్ణ, డి.ఎ.ఓ. శ్రీధర్ రెడ్డి, డి.ఎం.ఓ. నాగేశ్వర శర్మ, డి.సి.ఓ. ప్రవీణ్, ఎ.ఎం.సి.డైరెక్టర్స్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈకో టూరిజంతో ఉద్యోగ అవకాశాలు

## శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర) : ఈకో టూరిజం వల్ల అనంతగిరి రూపురేఖలే మారబోతున్నాయని, పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు పెద్ద మొత్తంలో పనులు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం అనంతగిరి గుట్టలో ఈకో టూరిజం అభివృద్ధిలో భాగంగా అనంతగిరి ఈకో అర్బన్ పార్క్, అనంతగిరి కొండల వీక్షణ గోపురం, అనంతగిరి పర్యావరణ పట్టణ ఉద్యాన వనము, అటవీ అతిథి గృహంలో డెక్కన్ వుడ్స్ అండ్ ట్రైల్స్ దీ బ్రీజ్ ను అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్ సి.సువర్ణ, చీఫ్ కన్సర్వేటర్లు ప్రియాంక వర్గీస్, సునీత భగవత్, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ , మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య లతో కలిసి సభాపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... అనంతగిరి ప్రాంతాన్ని పర్యావరణ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడం వల్ల వికారాబాద్ దశలవారీగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకో టూరిజం వల్ల పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందడమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడుతాయని ఆయన తెలిపారు. అనంతగిరిగుట్టలో వివిధ ఔషధ గుణాలు కలిగిన మూలికల చెట్లు ఉన్నందున పర్యాటకులు ఈ ప్రాంతానికి పెద్ద మొత్తంలో వస్తున్నారని ఆయన తెలిపారు. ప్రస్తుతం చేపడుతున్న పనులంటిని త్వరితగతిన పనులను చేపట్టి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం మూసీ నది జన్మస్థల ప్రాంతాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమాల్లో అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజా వినతులకు ప్రాధాన్యం

## తక్షణ పరిష్కారానికి కలెక్టర్ అంకిత్ ఆదేశాలు



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర)ఐడీఓసి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రజల నుండి వచ్చిన వినతిపత్రాలు, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖ పీడీ రవీంద్రనాథ్ పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వినతిపత్రాన్ని కలెక్టర్ శ్రద్ధగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వెంటనే పరిష్కరించగల అంశాలను అక్కడికక్కడే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఫిర్యాదులోని మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారం అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ వినతులను పూర్తి వివరాలతో పాటు అవసరమైన ఆధార పత్రాలతో సమర్పిస్తే పరిష్కార ప్రక్రియ వేగవంతమవుతుందని పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రతి ఫిర్యాదుకు సమర్థవంతమైన పరిష్కారం అందేలా అధికారులు కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీమహాత్మ బసవేశ్వర 892వ జయంతి వేడుకలు



శ్రీ మహాత్మ బసవేశ్వర 892వ జయంతి కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై, మహాత్మ బసవేశ్వర జీవితం, సూత్రాలు, సమానత్వం మరియు సామాజిక న్యాయం పై చేసిన కృషిని కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ఆయన చూపిన మార్గం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా మహాత్మ బసవేశ్వర చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, బిసి సంక్షేమ అధికారి ఇందిర, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి క్రాంతి కిరణ్ బీసీ సంఘాల ప్రతినిధులు కంపాటి రాజయ్య, మాటూరి శ్రీనివాస్, రుద్రశెట్టి యుగేందర్, మాటూరి మంజుల, శివ దర్శనం, సతీష్ తదితరులు మరియు జిల్లాలోని వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఏప్రిల్ 25న ఇన్నోవేషన్ పంచాయత్



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర) రాష్ట్రంలో ఆవిష్కరణలు, అంకురాలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమాన్ని ఈ నెల 25న నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు ఖమ్మం ఐటీ టవర్లో ఈ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన ఆవిష్కర్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్టార్టప్ వ్యవస్థాపకులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని వెలుపల ఉన్న వారికి అవసరమైన వనరులు, మార్గదర్శకత్వం అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ వేదికను రూపొందించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి నిపుణులతో నేరుగా చర్చించే అవకాశం ఉంటుంది. వ్యాపారం లేదా సాంకేతిక సవాళ్లపై అక్కడికక్కడే పరిష్కార సూచనలు, ఆలోచన ధృవీకరణ, నమూనా అభివృద్ధి, వ్యాపార విస్తరణ వంటి అంశాలపై మార్గదర్శకత్వం అందించనున్నారు. అదనంగా, ప్రభుత్వ పథకాలు, ఇంక్యుబేషన్ సహాయంపై కూడా నేరుగా కనెక్షన్లు కల్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సమ్మిళిత ఆవిష్కరణ వాతావరణాన్ని నిర్మించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని ఈ కార్యక్రమం బలపరుస్తుందని పేర్కొన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుంచి ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు క్యూఆర్ కోడ్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ రాష్ట్ర ప్రభుత్వ ఐటీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో 2017లో స్థాపించబడింది. రాష్ట్రంలో ఆవిష్కరణలను ప్రోత్సహించి, స్టార్టప్‌లకు అనుకూల వాతావరణాన్ని కల్పించడం దీని ప్రధాన లక్ష్యం.

# ప్రజల సమస్యల చట్టపర పరిష్కారానికి తక్షణ కృషి

## సూర్యాపేట జిల్లా ఎస్పి కె నరసింహ



సూర్యాపేట ఏప్రిల్ 20:(విజన్ ఆంధ్ర)పోలీసు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి నరసింహ జిల్లా పోలీస్ కార్యాలయం నందు పిర్యాదుదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన పిర్యాదుదారుల నుండి పిర్యాదులు స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికై సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తక్షణ ఆదేశాలు, సూచనలు చేసి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యలపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు బరోసా కల్పించాలి అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# కాళేశ్వరం ముక్తీశ్వరదేవాలయ అభివృద్ధి పనులకు భూమి పూజ



విజన్ ఆంధ్ర ఏప్రిల్ 20 భూపాలపల్లి జిల్లా కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం పునరాభివృద్ధి పనులకు భూమిపూజ కార్య క్రమం భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పాల్గొన్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, తదితరులు. కాళేశ్వరంలో రూ. 198 కోట్లతో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం పునరాభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం బస్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన సీఎం. హాజరైన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, తదితరులు.

# ఘనంగా పెద్దిరెడ్డి రాజా జన్మదిన వేడుకలు



సూర్యాపేట ఏప్రిల్ 20:(విజన్ ఆంధ్ర)సూర్యాపేట జిల్లా కేంద్రంలో సోమవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా జన్మదిన వేడుకలు విద్యానగర్ లో నేతల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పెద్దిరెడ్డి రాజా మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని, ఆయనకు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. అలాగే ఆయన సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని కోరుతూ పలువురు నేతలు అభినందనలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కౌన్సిలర్స్ డాక్టర్ ఊర రామ్మూర్తి, జ్యోతి కరుణాకర్, గండూరి రమేష్, సర్పంచ్ భూక్య రాజా నాయక్, నాయకులు నేరెళ్ల మధు పెద్దిరెడ్డి గణేష్, పైరబోయిన శ్రీనివాస్, గోదాల రంగారెడ్డి,నిమ్మల వెంకన్న, యమ ప్రభాకర్ సుమన్ మెడికల్ షాప్, రాచకొండ శ్రీనివాస్, తోట శ్యామ్, పలువురు నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం" ఒక గొప్ప అవకాశం

## హనుమకొండ జిల్లా కలెక్టర్



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర)యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం" ఒక గొప్ప అవకాశం అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ పథకానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న ఈ పథకం ద్వారా యువతకు ప్రముఖ కంపెనీలలో ఇంటర్న్‌షిప్ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. 2024 ̇ 2025 బడ్జెట్‌లో ప్రకటించిన ఈ పథకం ప్రస్తుతం మూడవ దశలో కొనసాగుతున్నదని చెప్పారు. ఇంటర్న్‌షిప్ కాలవ్యవధి 6 నెలలు లేదా 9 నెలలు ఉండగా, ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 9,000 స్టైపెండ్‌తో పాటు ఒకసారి చెల్లించే రూ. 6,000 గ్రాంట్ అందించబడుతుందని తెలిపారు. అదేవిధంగా, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనల కింద బీమా రక్షణ కూడా లభిస్తుందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా యువతకు వాస్తవ వ్యాపార వాతావరణంలో అనుభవం, నైపుణ్యాభివృద్ధి, మరియు భవిష్యత్ ఉద్యోగ అవకాశాలపై అవగాహన పెరుగుతుందని కలెక్టర్ వివరించారు. అర్హతలు: ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ లేదా పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తి చేసి ఉండాలి. ప్రస్తుతం డిగ్రీ లేదా పీజీ కోర్సులు (బీఏ, బీకాం, బీఎస్సీ, బీసీఏ, బీబీఏ, బీఫార్మా, బీఈ, బీటెక్, ఎంఏ, ఎంకాం, ఎంసీఏ, ఎంటెక్ మొదలైనవి) అభ్యసిస్తున్న వారు ఈ పథకానికి అర్హులు కారు. అభ్యర్థులు అధికారిక పోర్టల్‌లో మొబైల్ నంబర్ ద్వారా రిజిస్టర్ చేసుకొని, ఆధార్ ఈ-కేవైసీ ద్వారా ఈమెయిల్ ధృవీకరణ పూర్తి చేయాలి. అనంతరం విద్యా అర్హతలకు సంబంధించిన పత్రాలను జేపీఈజి లేదా పిడిఎఫ్ రూపంలో అప్లోడ్ చేసి, తమ అర్హతలకు అనుగుణంగా గరిష్టంగా మూడు ఇంటర్న్‌షిప్ అవకాశాలను ఎంపిక చేసుకొని దరఖాస్తు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. మరిన్ని వివరాల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800 116090 ను సంప్రదించవచ్చని, అలాగే జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్‌ను 9441903435 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ రవి, డిఆర్ ఓ సత్య పాల్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లి ఆలోచనలకు కార్యరూపం ఆదివాసీల 'విజ్ఞాన యాత్ర'

**ఈ నెల 22 న ఉట్నూరులో 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్' ను ప్రారంభించనున్న మంత్రి జూపల్లి**

**సంస్కృతితో పాటు ఆధునికతను అవలోకనం చేసేలా కార్యక్రమ రూపకల్పన**

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 20, (విజన్ ఆంధ్ర) ఆదివాసీ బిడ్డల అభ్యున్నతే లక్ష్యంగా, వారిలో విజ్ఞాన కాంతులు నింపాలన్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వినూత్న ఆలోచన ఆచరణలోకి రానుందిగతంలో ఉట్నూరు మండలం కుమ్మరికుంటలో పర్యటించిన సందర్భంలో, అక్కడి ఆదివాసీలతో ముచ్చటించిన మంత్రి.. "మిమ్మల్ని హైదరాబాద్‌కు తీసుకెళ్లి, అక్కడి అభివృద్ధిని, చారిత్రక కట్టడాలను చూపిస్తాను" అని హామీ ఇచ్చారు. తన ఆలోచనల నుంచి పుట్టిన వినూత్న కార్యక్రమానికి 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్' పేరుతో కార్యరూపం దాల్చనుంది. బుధవారం ఉదయం 6 గంటలకు ఉట్నూరు మండలం గొండుగూడలో జెండా ఊపి ఈ విజ్ఞాన యాత్రను మంత్రి జూపల్లి స్వయంగా లాంఛనంగా ప్రారంభించనున్నారు. కేవలం పర్యాటక ప్రదేశాలను చూడటమే కాకుండా, ఆదివాసీలు ప్రపంచ పోకడలను, ఆధునిక అభివృద్ధిని, చారిత్రక వారసత్వాన్ని దగ్గరగా గమనించాలన్నది మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన సంకల్పం. వారి ఆలోచనల నుంచి పుట్టిన ఈ ప్రత్యేక విజ్ఞాన యాత్రలో ఉట్నూరు ప్రాంతానికి చెందిన సుమారు 650 మంది ఆదివాసీలు పాల్గొంటున్నారు. ఆదివాసీల సంస్కృతికి – నగర నాగరికతకు మధ్య వారధిని నిర్మించాలన్న మంత్రి ఆకాంక్ష ఈ కార్యక్రమం ద్వారా నెరవేరనుంది. యాత్ర సాగనుందిలాఈ విజ్ఞాన యాత్రను మొత్తం మూడు విడతలుగా రూపకల్పన చేశారు. ఏప్రిల్ 22 నుంచి 26 వరకు సాగే ఈ పర్యటనలో ఒక్కో బ్యాచ్‌కు 200 నుండి 250 మంది చొప్పున మూడు బ్యాచ్‌లుగా హైదరాబాద్‌ను సందర్శిస్తారు. వీరి సౌకర్యార్థం మంత్రి ఆదేశాల మేరకు 5 ప్రత్యేక ఏసీ బస్సులను పర్యాటక శాఖ సిద్ధం చేసింది. హైదరాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయం, చార్మినార్, గోల్కొండ కోట, తారామతి బరాదరి, లుంబినీ పార్క్, శిల్పారామం వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలను వీరు సందర్శించనున్నారు. అతిథి మర్యాదల్లో లోటు లేకుండాయాత్రకు వచ్చే అడవి బిడ్డలకు బస, భోజన వసతులలో ఎటువంటి లోటు రాకుండా చూడాలని మంత్రి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. చారిత్రక కట్టడం తారామతి బరాదరిలో వీరికి బస ఏర్పాటు చేయడంతో పాటు, ఆత్మీయ ఆతిథ్యం అందించేందుకు పర్యాటక శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మారుమూల అడవుల నుంచి వచ్చే ఆదివాసీలకు ఈ రెండు రోజుల పర్యటన ఒక మధురమైన జ్ఞాపకంగా మిగిలిపోనుంది. పర్యాటక శాఖ, ఆదిలాబాద్ కలెక్టర్, ఐటీడీఏ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు.

# అధికారిక స్మరణం ఆదివాసీల సంబురం 45 ఏళ్ల తర్వాత ఇంద్రవెల్లిలో స్వేచ్ఛగా నివాళి,

## అమరుల త్యాగాలను స్మరించుకున్న నేతలు



ఇంద్రవెల్లి, ఏప్రిల్ 20, (విజన్ ఆంధ్ర) ఇంద్రవెల్లి లోని అమరవీరుల స్మృతివనంలో సోమవారం ఘనంగా నిర్వహించిన స్మారక వేడుకలు ఆదివాసీలకు భావోద్వేగ క్షణాలను అందించాయి. 45 ఏళ్ల తర్వాత స్వేచ్ఛగా అమరులకు నివాళులర్పించుకునే అవకాశం లభించడంతో అధిక సంఖ్యలో గిరిజనులు హాజరై తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ ఎంపీ సోయం బాపూరావ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆత్రం సుగుణతో కలిసి అమరవీరుల స్థూపానికి పూజలు నిర్వహించి జెండా ఆవిష్కరించారు. అనంతరం స్థూపానికి పూలమాలలు వేసి అమరులకు ఘన నివాళు లర్పించారు. సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సంస్కరణ దినోత్సవం సందర్భంగా అమరుల కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం అందిస్తామని తెలిపారు. గిరిజనులకు భూహక్కులు ఆర్వోఎఫ్ఆర్ ద్వారా కల్పించామని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, స్మృతి వన అభివృద్ధి కోసం కాంపౌండ్ వాల్, సోలార్ కరెంట్, బోర్‌వెల్ వంటి సదుపాయాలు కల్పించామని చెప్పారు. స్మృతి వనాన్ని రూ. 15 లక్షలతో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు ఇళ్ల సమస్య, త్రీ-ఫేజ్ విద్యుత్, తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ పీవో, అటవీ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయుడు అత్రం భుజేంద్రరావు రచించిన "ఆ గాయానికి 44 ఏళ్లు" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, గిరిజనులకు అందుతున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. పోలీస్ మహాసభల ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా ఆడపిల్లల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ, స్మృతివన అభివృద్ధి పనులను మూడు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. గిరిజన గ్రామాల్లో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి బోర్‌వెల్‌లు లేదా బావులు మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యార్థులు చదువు మానేయకుండా తల్లిదండ్రులు చైతన్యం కలిగి ఉండాలని, గ్రామ పటేళు ,, సార్మేడి నాయకులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆదివాసీ సంఘాల నాయకులు, సార్మేడీలు, పటేళ్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చలో జగిత్యాల కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలిన పీర్జాదిగూడ బీఆర్ఎస్ శ్రేణులు

**– కేసీఆర్ నాయకత్వంలో తిరిగి బంగారు తెలంగాణ సాధిద్దాం**
**– మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**



బోడుప్పల్, ఏప్రిల్ 20(విజన్ ఆంధ్ర) : అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, కేవలం రెండున్నరేళ్లలోనే తెలంగాణను తిరిగి వెనక్కి నెడుతోందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం మన తెలంగాణను కాపాడుకోవాలంటే కేసీఆర్ నాయకత్వమే మార్గమని పిలుపునిచ్చారు. జగిత్యాల నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్రకు శ్రీకారం" అనే నినాదంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సమక్షంలో, కాంగ్రెస్ నాయకుడు మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్న సందర్భంగా నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, ఆకుల మధుకర్, యాసారం శ్రీనివాస్, మునికింట్ల కిరణ్ గౌడ్, గడీల జగన్ రెడ్డి, పింగళి జోగిరెడ్డి బుల్లెట్ శంకర్, మల్లం వెంకటేష్ గౌడ్, మహేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, అశోక్ రెడ్డి, కిరణ్ నాయక్, సురేష్, వెంకటయ్య, రాము, చక్రి, విక్కీ, రాకేష్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి: అడిషనల్ కలెక్టర్ చిత్రు




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20, (విజన్ ఆంధ్ర) ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదిలాబాద్ అడిషనల్ కలెక్టర్ చిత్రు సంబంధిత అధికారులను ఆదేశించారుసోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన ఓటరు మ్యాపింగ్‌పై అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆయన అధికారులతో మాట్లాడుతూ, ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓలు) తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్‌డిఓ స్రవంతి, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన "ఆమని పిలుపు, అంతా రాగమయం" వీణా నాదం, గాత్ర కచేరీ సంగీతోత్సవం

హైదరాబాద్ ఏప్రిల్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్) : ప్రఖ్యాత సాంస్కృతిక సంస్థ "నాద ప్రభ "ఆధ్వర్యంలో ప్రముఖ శాస్త్రీయ సంగీతం శిక్షణ సంస్థ 'వర వీణ మ్యూజిక్ అకాడమీ' నిర్వాకురాలు, ప్రముఖ శాస్త్రీయ సంగీత కళాకారిణి, సంగీత గురువు కూరెళ్ల. శాంతి చంద్రిక నేతృత్వంలో శిష్య బృందంతో కలసి "ఆమని పిలుపు, అంతా రాగమయం – జగమంతా రామమయం. శివం – సుందరం" పేరిట సుమధురంగా నిర్వహించిన వీణా నాదం, సుస్వరాల గాత్ర కచేరీ శాస్త్రీయ సంగీతోత్సవం కార్యక్రమం శ్రవణానందకరంగా నేత్రపర్వంగా సాగింది. శనివారంనాడు రవీంద్రభారతి మెయిన్ ఆడిటోరియం, హైదరాబాద్ వేదికగా కన్నుల పండుగగా ఏర్పాటు చేసిన ఈ శాస్త్రీయ సంగీత ఉత్సవం కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది, అలరించింది. సంగీత గురువు శాంతి చంద్రిక శిష్య బృందం వీణ నాదం, గాత్ర కచేరీ చేస్తూ ప్రకృతి లోని నవరసాలు గురించి తెలిపేలా వాయిస్తూ , పురుష తత్వం ప్రతిబింబించే శివుడు, రాముల వారి కృతులను ఆలపించారు. వీణ పైన అన్నపూర్ణి , మాత మలయధ్వజ, అమ్మ ఆనంద దాయిని వంటి కృతులు, తిల్లానా వాయించగా, గాత్రంలో భో శంభో, నాద తనుమనిషం, సామగానలోలనే కృతులను సుస్రావ్యంగా కూరెళ్ల శాంతి చంద్రిక శిష్య బృందం ఆలపించి ప్రేక్షకులను భక్తి పర్వతంలో మైమరపింపజేశారు. ప్రకృతి కాపాడవలసిన బాధ్యత అందరిదీ అనే సామాజిక సందేశం ఈ వీణా నాదం, గాత్ర కచేరీ ద్వారా అందించి, కార్యక్రమానికి అతిథులుగా హాజరైన మాజీ ఐఏఎస్ అధికారి ఎల్. వి. సుబ్రహ్మణ్యం, హైదరాబాద్ సిస్టర్స్ లో ప్రముఖులైన హరిప్రియ, సంధానకర్త అయ్యగారి శ్యాంసుందర్, అయ్యగారి జయలక్ష్మి ఇతర ప్రముఖుల ప్రశంసలను, శుభాకాంక్షలు, ప్రేక్షకుల అభినందనలను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి వాయిద్యసహకారం, వైయలిన్ పైన రమా గామిని,మృదంగం పైన ఎం. చంద్రకాంత్,తబలా అరవింద్ శిష్టా,కంజీరా పైన అనంత్ కశ్యప్ అద్భుతంగా సహకరించి కార్యక్రమానికి శోభబులు అద్దారు.

పాన్ ఇండియా స్థాయిలోసినిమా, టీవీ, ఒటిటి వేదికలపై వెలుగొందుతున్న ప్రముఖ హీరో, రచయిత,దర్శకుడు, ఎడిటర్, స్టంట్స్ కొరియోగ్రాఫర్, ప్రతిష్టాత్మక గద్దర్ అవార్డు పురస్కార గ్రహీత "చంద్రశేఖర్ రాథోడ్" రూపొందించిన వరల్డ్ డిజిటల్ ప్రీమియర్‌యాక్షన్ థ్రిల్లర్ "గ్యాంగ్స్టర్" మూవీ ప్రివ్యూ స్క్రీనింగ్ కి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. శనివారంనాడు రవీంద్ర భారతి రెండవ ఫ్లోర్ "పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్" హైదరాబాద్ లో స్క్రీనింగ్ చేసిన ఈ యాక్షన్ గ్యాంగ్స్టర్ మూవీ చూసిన అనంతరం మూవీ కళాకారులను, విలన్ గా నటించిన ఆడ్ల సతీష్ కుమార్ ను, హీరో, దర్శకుడు చంద్రశేఖర్ రాథోడ్ ను విశేషంగా అభినందించి, ప్రశంసించిన సత్కరించిన పలువురు సినీ ప్రముఖులు.







# ఘనంగా అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్

నూతనకల్..ఏప్రిల్ 20 ( విజన్ ఆంధ్ర)మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలతో పాటు మండల పరిధిలోని మాచినపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు మెమొంటోలను, సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి,మాచినపల్లి సర్పంచ్ గుగులోతు కొటేష్ నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సూర్య కళ,వార్డు సభ్యులు హేము లాల్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్,విభవ, మురళి,అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ రాపాక విజయరాజుకు ప్రతిష్టాత్మక 'దళిత రత్న' అవార్డు




సంగారెడ్డి, విజన్ ఆంధ్ర బ్యూరో.(20ఏప్రిల్)రాపాక విజయరాజును ప్రతిష్టాత్మక 'దళిత రత్న' అవార్డు వరించింది. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని అంబేద్కర్ కళాభవన్‌లో ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ, బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఉత్సవాల కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాపాక విజయరాజు ఈ అవార్డును అందుకున్నారు. ఉత్సవాల కమిటీ కో–చైర్మన్ సుదర్శన్ బాబు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్ చేతుల మీదుగా ఆయన ఈ గౌరవాన్ని పొందారు. ఈ సందర్భంగా రాపాక విజయరాజు మాట్లాడుతూ, దళిత రత్న అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది. ఈ పురస్కారం నా బాధ్యతను మరింత పెంచింది. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు, సామాజిక సాధికారత కోసం నా వంతు కృషిని మరింత ముమ్మరం చేస్తాను అని పేర్కొన్నారు. ఈ గుర్తింపునకు సహకరించిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు, ఉత్సవాల కమిటీ సభ్యులకు, దళిత జర్నలిస్టుల ఫోరం కుటుంబ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు దుమ్మాటి శివకుమార్, రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, పరంజ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ధనుష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జగత్ ప్రకాష్, శ్రీను, కర్రోళ్ల అన్నమ్మ, సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు కె.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఉద్యోగాల పేరుతో మోసం చేసిన నిందితుడి అరెస్ట్, రిమాండ్

**స్పైస్ జెట్ లో ఉద్యోగం పేరుతో లక్షల్లో దోపిడీ**

**బాధితురాలి ఫిర్యాదుతో మావల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.**

**– ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 20, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా మావల పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించినట్లు మావలా ఎస్సై రాజశేఖర్ రెడ్డి తెలిపారు. స్పైస్‌జెట్ ఎయిర్‌పోర్ట్ ఉద్యోగాల పేరుతో లక్షల్లో మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళ్తే, నిందితుడు వాగ్మారే రాజరత్న (37), కేఆర్‌కే కాలనీ, ఆదిలాబాద్ నివాసి (మూలం: నాందేడ్ జిల్లా, మహారాష్ట్ర) "జూబిలీ ఓవర్సీస్ ఆన్‌లైన్ ఫెసిలిటీ లోన్స్" మరియు "స్పైస్‌జెట్ లిమిటెడ్ ఎయిర్‌పోర్ట్ జాబ్స్" పేరుతో భుక్తాపూర్‌లో నకిలీ కార్యాలయం నిర్వహిస్తూ, తాను స్పైస్‌జెట్ సంస్థకు చెందిన అధికారి అని చెప్పి ఉద్యోగార్థులను నమ్మించి డబ్బులు వసూలు చేస్తున్నాడు.బాధితురాలు నిజామాబాద్ జిల్లా కు చెందిన జాధవ్ రమాబాయి ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేయబడింది. అక్టోబర్ 2023లో ఆమె ఇద్దరు కుమార్తెలకు హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఉ ద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి ₹3,40,000 నగదు మరియు ఆన్‌లైన్ ద్వారా తీసుకున్నాడు.మోసం కొనసాగించేందుకు నిందితుడు చిన్న కుమార్తెకు నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్‌ను ఈమెయిల్ ద్వారా పంపించాడు. అలాగే హైదరాబాదు ఎయిర్‌పోర్ట్ సమీపంలో హాస్టల్‌లో చేర్పించి అదనపు ఖర్చులు చేయించాడు. అనంతరం కార్యాలయం మూసివేసి పరారయ్యాడు.విశ్వసనీయ సమాచారం మేరకు మావల పోలీస్ స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్ నేతృత్వంలోని బృందం 20 ఏప్రిల్ 2026 ఉదయం రాంనగర్, ఆదిలాబాద్‌లో నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.నిందితుడి వద్ద నుండి మోసాలకు ఉ పయోగించిన వీవో మొబైల్ ఫోన్, డబ్బుల లావాదేవీలకు సంబంధించిన డిజిటల్ ఆధారాలు మరియు నకిలీ ఈమెయిల్ కమ్యూనికేషన్ వివరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించి , అదే గ్రామానికి చెందిన మరో మహిళ నుండి ₹4,50,000 మోసం చేసినట్లు వెల్లడించాడు. ఈ మోసాలకు సంబంధించి మరింత మంది బాధితులు ఉన్నారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ప్రజలు ఇలాంటి మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదిలాబాద్ జిల్లా పోలీసులు సూచించారు. స్పైస్‌జెట్ వంటి సంస్థలలో ఉద్యోగ నియామకాలు అధికారిక వెబ్‌సైట్లు మరియు చట్టబద్ధ మార్గాల ద్వారానే జరుగుతాయని, "ఖచ్చితమైన ఉద్యోగం" పేరుతో డబ్బులు అడిగే వ్యక్తులను నమ్మవద్దని సూచించారు.


## నకిలీ ఉద్యోగాల పేరుతో మోసం చేసిన నిందితుడి అరెస్ట్, రిమాండ్

**స్పైస్ జెట్ లో ఉద్యోగం పేరుతో లక్షల్లో దోపిడీ. బాధితురాలి ఫిర్యాదుతో మావల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు**

**– ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 20, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా మావల పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించినట్లు మావలా ఎస్సై రాజశేఖర్ రెడ్డి తెలిపారు. స్పైస్‌జెట్ ఎయిర్‌పోర్ట్ ఉద్యోగాల పేరుతో లక్షల్లో మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళ్తే, నిందితుడు వాగ్మారే రాజరత్న (37), కేఆర్‌కే కాలనీ, ఆదిలాబాద్ నివాసి (మూలం: నాందేడ్ జిల్లా, మహారాష్ట్ర) "జూబిలీ ఓవర్సీస్ ఆన్‌లైన్ ఫెసిలిటీ లోన్స్" మరియు "స్పైస్‌జెట్ లిమిటెడ్ ఎయిర్‌పోర్ట్ జాబ్స్" పేరుతో భుక్తాపూర్‌లో నకిలీ కార్యాలయం నిర్వహిస్తూ, తాను స్పైస్‌జెట్ సంస్థకు చెందిన అధికారి అని చెప్పి ఉద్యోగార్థులను నమ్మించి డబ్బులు వసూలు చేస్తున్నాడు.బాధితురాలు నిజామాబాద్ జిల్లా కు చెందిన జాధవ్ రమాబాయి ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేయబడింది. అక్టోబర్ 2023లో ఆమె ఇద్దరు కుమార్తెలకు హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి ₹3,40,000 నగదు మరియు ఆన్‌లైన్ ద్వారా తీసుకున్నాడు.మోసం కొనసాగించేందుకు నిందితుడు చిన్న కుమార్తెకు నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్‌ను ఈమెయిల్ ద్వారా పంపించాడు. అలాగే హైదరాబాదు ఎయిర్‌పోర్ట్ సమీపంలో హాస్టల్‌లో చేర్పించి అదనపు ఖర్చులు చేయించాడు. అనంతరం కార్యాలయం మూసివేసి పరారయ్యాడు.విశ్వసనీయ




సమాచారం మేరకు మావల పోలీస్ స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్ నేతృత్వంలోని బృందం 20 ఏప్రిల్ 2026 ఉదయం రాంనగర్, ఆదిలాబాద్‌లో నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.నిందితుడి వద్ద నుండి మోసాలకు ఉపయోగించిన వీవో మొబైల్ ఫోన్, డబ్బుల లావాదేవీలకు సంబంధించిన డిజిటల్ ఆధారాలు మరియు నకిలీ ఈమెయిల్ కమ్యూనికేషన్ వివరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించి , అదే గ్రామానికి చెందిన మరో మహిళ నుండి ₹4,50,000 మోసం చేసినట్లు వెల్లడించాడు. ఈ మోసాలకు సంబంధించి మరింత మంది బాధితులు ఉన్నారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ప్రజలు ఇలాంటి మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదిలాబాద్ జిల్లా పోలీసులు సూచించారు. స్పైస్‌జెట్ వంటి సంస్థలలో ఉద్యోగ నియామకాలు అధికారిక వెబ్‌సైట్లు మరియు చట్టబద్ధ మార్గాల ద్వారానే జరుగుతాయని, "ఖచ్చితమైన ఉద్యోగం" పేరుతో డబ్బులు అడిగే వ్యక్తులను నమ్మవద్దని సూచించారు.


# అలరించిన "ఆమని పిలుపు, అంతా రాగమయం" వీణా నాదం, గాత్ర కచేరీ సంగీతోత్సవం




హైదరాబాద్ ఏప్రిల్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్) : ప్రఖ్యాత సాంస్కృతిక సంస్థ "నాద ప్రభ "ఆధ్వర్యంలో ప్రముఖ శాస్త్రీయ సంగీతం శిక్షణ సంస్థ 'వర వీణ మ్యూజిక్ అకాడమీ' నిర్వాకురాలు, ప్రముఖ శాస్త్రీయ సంగీత కళాకారిణి, సంగీత గురువు కూరెళ్ల. శాంతి చంద్రిక నేతృత్వంలో శిష్య బృందంతో కలసి "ఆమని పిలుపు, అంతా రాగమయం – జగమంతా రామమయం. శివం – సుందరం" పేరిట సుమధురంగా నిర్వహించిన వీణా నాదం, సుస్వరాల గాత్ర కచేరీ శాస్త్రీయ సంగీతోత్సవం కార్యక్రమం శ్రవణానందకరంగా నేత్రపర్వంగా సాగింది.శనివారంనాడు రవీంద్రభారతి మెయిన్ ఆడిటోరియం, హైదరాబాద్ వేదికగా కన్నుల పండుగగా ఏర్పాటు చేసిన ఈ శాస్త్రీయ సంగీత ఉత్సవం కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది, అలరించింది.సంగీత గురువు శాంతి చంద్రిక శిష్య బృందం వీణ నాదం, గాత్ర కచేరీ చేస్తూ ప్రకృతి లోని నవరసాలు గురించి తెలిపేలా వాయిస్తూ , పురుష తత్వం ప్రతిబింబించే శివుడు, రాముల వారి కృతులను ఆలపించారు. వీణ పైన అన్నపూర్ణి , మాత మలయద్వజ, అమ్మ ఆనంద దాయిని వంటి కృతులు, తిల్లానా వాయించగా, గాత్రంలో భో శంభో, నాద తనుమనిషం, సామగానలోలనే కృతులను సుస్రావ్యంగా కూరెళ్ల శాంతి చంద్రిక శిష్య బృందం ఆలపించి ప్రేక్షకులను భక్తి పర్వతంలో మైమరపింపజేశారు.ప్రకృతి కాపాడవలసిన బాధ్యత అందరిదీ అనే సామాజిక సందేశం ఈ వీణా నాదం, గాత్ర కచేరీ ద్వారా అందించి, కార్యక్రమానికి అతిథులుగా హాజరైన మాజీ ఐఏఎస్ అధికారి ఎల్. వి. సుబ్రహ్మణ్యం, హైదరాబాద్ సిస్టర్స్ లో ప్రముఖులైన హరిప్రియ, సంధానకర్త అయ్యగారి శ్యాంసుందర్, అయ్యగారి జయలక్ష్మి ఇతర ప్రముఖుల ప్రశంసలను, శుభాకాంక్షలు, ప్రేక్షకుల అభినందనలను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి వాయిద్యసహకారం, వైయలిన్ పైన రమా గామిని,మృదంగం పైన ఎం. చంద్రకాంత్,తబలా అరవింద్ శిష్టా,కంజీరా పైన అనంత్ కశ్యప్ అద్భుతంగా సహకరించి కార్యక్రమానికి శోభబులు అద్దారు.

# సంగారెడ్డి ప్రజలకు వరంగా అడ్వాన్స్‌డ్ కార్డియాక్ సెంటర్

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ చేతుల మీదుగా ప్రారంభం



సంగారెడ్డి, విజన్ ఆంధ్ర బ్యూరో.(ఏప్రిల్ 20)సంగారెడ్డి పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో సన్ రైస్ హాస్పిటల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ కార్డియాక్ సెంటర్ను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగుండె సంబంధిత అత్యవసర సమస్యలకు తక్షణ చికిత్స అందించే విధంగా ఆధునిక సదుపాయాలతో ఈ కార్డియాక్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు.సన్ రైస్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ స్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రముఖ కార్డియాలజిస్టు డా. రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన వైద్య బృందం 24 గంటల పాటు సేవలు అందిస్తుందని తెలిపారు కొత్తగా ప్రారంభించిన ఈ అడ్వాన్స్‌డ్ కార్డియాక్ సెంటర్లో ఆధునిక క్యాథ్ ల్యాబ్ సౌకర్యం, 24 గంటల అత్యవసర గుండె వైద్య సేవలు, అత్యాధునిక నిర్ధారణ, చికిత్స పరికరాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.అదేవిధంగా, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అర్హులైన రోగులకు ఆరోగ్యశ్రీ పథకం కింద పలు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు నగదు రహితంగా (కాష్లేస్ ) అందించబడనున్నాయి. ఇందులోకార్డియాలజీ, న్యూరో సర్జరీ, యూరాలజీ, నెఫ్రాలజీ, సాధారణ ప్రత్యేక శస్త్రచికిత్సలు వంటి సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శివాలయంలో వెల్లివిరిసిన అన్నదాతల దాతృత్వం

## ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం




పెన్‌పహాడ్, ఏప్రిల్ 20 ( విజన్ ఆంధ్ర)మండల కేంద్రంలోని శివాలయంలో సోమవారం నిర్వహించిన కాలభైరవ విగ్రహ ప్రతిష్టా మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పెన్‌పహాడ్ గ్రామ వాస్తవ్యులు తూడి వెంకట రంగారెడ్డి, శివరాత్రి లక్ష్మీ శేఖర్ గారలు దాతలుగా వ్యవహరించి తమ ఉదారతను చాటుకున్నారు.విగ్రహ ప్రతిష్టాపనను పురస్కరించుకుని ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ దాతలు వెంకట రంగారెడ్డి, లక్ష్మీ శేఖర్ గారలు అత్యంత భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ చేశారు. వేలాది మంది భక్తులకు అన్నదాన సేవలు అందించిన దాతల సేవా గుణాన్ని గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.ఉదయం గణపతి పూజతో ప్రారంభమైన ఈ మహోత్సవం, శాస్త్రోక్తంగా జరిగిన కాలభైరవ విగ్రహ ప్రతిష్టాపన, శాంతి కళ్యాణంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులందరూ అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.


# ఉన్నందాస్ గడ్డ ఆంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమం



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర)ఉన్నందాస్ గడ్డలోని ఆంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ డాక్టర్ స్వప్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించి, వారి విద్యా ప్రారంభానికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా, యువతులకు (ఏజ్ గర్ల్స్‌కు) పెన్లు పంపిణీ చేశారు.కార్పొరేటర్ డాక్టర్ స్వప్న తల్లులకు మరియు యువతులకు పోషకాహారం (పోషణ) ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన ఆహారం, పిల్లల ఎదుగుదలలో పోషణ పాత్ర గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆంగన్‌వాడీ కేంద్రంలో అందిస్తున్న సేవల గురించి కూడా వివరించారు. చిన్నారుల సంరక్షణ, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న పథకాలు, సేవలను అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, తల్లులు, యువతులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ వేగవంతం చేయాలి

## ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర) ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొన్ని రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ 95 శాతానికి పైగా పూర్తయిందని, తెలంగాణలో కూడా అదే స్థాయిలో పురోగతి సాధించేందుకు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉ ందన్నారు. ఈఆర్ఓలు, ఏఈఆర్వోలు తమ పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓలు), సూపర్వైజర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు అందిస్తూ క్షేత్రస్థాయిలో పనులను క్రమబద్ధంగా పర్యవేక్షించాలని సూచించారు.రాజకీయ పార్టీల ఏజెంట్ల నియామకంపై ఇప్పటికే సమావేశాలు నిర్వహించినందున, వారి సహకారాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పరిధిలోని బిఎల్ఓలతో సమన్వయం పెంచుకుని మ్యాపింగ్ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ముఖ్యంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ, కొత్తగూడెం పట్టణాల్లో మ్యాపింగ్ పనులు పెండింగ్‌లో ఉ న్నాయని తెలిపారు. బిఎల్ఓలు, సూపర్వైజర్ల సమన్వయంతో వారం రోజుల్లో గణనీయమైన పురోగతి సాధించేలా చర్యలు చేపడుతున్నామని, ప్రతిరోజూ సమీక్షలు నిర్వహిస్తూ అవసరమైన మార్గదర్శకాలు అందజేస్తామని చెప్పారు.ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డీఓ మధు, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

## సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



పెన్ పహాడ్, ఏప్రిల్ 20(విజన్ ఆంధ్ర)"రైతులు తాము పండించిన ప్రతి గింజను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలి, దళారులను నమ్మి మోసపోవద్దు" అని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని చీదేళ్ల పిఏసిఎస్ ఆధ్వర్యంలో మేఘ్యా తండా గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు, తహసిల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి, పిఏసిఎస్ ఇన్చార్జ్ ఆనంద్, గ్రామ సర్పంచ్ భూక్య రాజు నాయక్, సీఈఓ సోమ్లా నాయక్ .గ్రామపంచాయతీ కార్యదర్శి సంజయ్, సిబ్బంది లక్ష్మణ్, రవీందర్, సైదులు, సర్పంచులు ఒగ్గు రవి, ఇటికాల శ్రీను, కొండేటి పవన్, దొంగరి లింగస్వామి, సుంకరి సుజాత, గాయం సురేందర్ రెడ్డి, గాయం కరుణాకర్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గెలుపు గుర్రాల కోసం వేట పాత వారికే పట్టా? కొత్త వారికి ఛాన్సా?

**మండల రాజకీయాల్లో ముదిరిన చర్చ..**

**ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలపై ఆశావాహుల కన్నే!**



పెన్ పహాడ్, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర)గ్రామాల్లో మళ్ళీ రాజకీయ దుమారం మొదలైంది. పొద్దున లేచింది మొదలు రచ్చబండల దగ్గర, టీ కొట్టుల వద్ద చర్చ అంతా రాబోయే ఎన్నికల చుట్టూనే తిరుగుతోంది. ప్రధాన పార్టీల నాయకులు గెలుపు గుర్రాల వేటలో పడగా, అభ్యర్థుల ఎంపికపై మండల వ్యాప్తంగా ఆసక్తికరమైన సమీకరణాలు తెరపైకి వస్తున్నాయి. ముఖ్యంగా మొన్నటి స్థానిక ఎన్నికల ఫలితాలు ఈసారి టికెట్ల కేటాయింపులో కీలక పాత్ర పోషించనున్నాయి.**గత ఓటమే.. ఈసారి పెట్టుబడి!** మొన్నటి సర్పంచ్ ఎన్నికల తీర్పు రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరిచింది. గతంలో ఓడిపోయి కూడా కుంగిపోకుండా, ప్రజల మధ్యే ఉంటూ పట్టు సాధించిన అభ్యర్థులకు ఓటర్లు బ్రహ్మరథం పట్టారు. "ఒక్కసారి ఓడితేనే కదా గెలుపు విలువ తెలిసేది" అన్న సామెతను నిజం చేస్తూ, ఓడిన వారే ఎక్కువ చోట్ల జైకేతనం ఎగురవేశారు. ఇదే 'సెంటిమెంట్' ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ రిపీట్ అవుతుందని, గతంలో ఓడిపోయిన వారికి టికెట్ ఇస్తే గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉంటాయని పార్టీల అంతర్గత సర్వేలు చెబుతున్నాయి.**టికెట్ ఆశించి భంగపడ్డ వారి 'పంతం'**మరోవైపు, గత ఎన్నికల్లో రిజర్వేషన్ల మార్పు వల్ల లేదా పార్టీ సర్దుబాట్ల వల్ల టికెట్ రాక నిరాశ చెందిన 'ఆశావాహులు' ఈసారి ఎలాగైనా బరిలో దిగాలని పట్టుదలతో ఉన్నారు. "గతంలో పార్టీ కోసం త్యాగం చేశాం.. ఈసారి మాకు అవకాశం ఇవ్వకపోతే రాజకీయ భవిష్యత్తు ఏంటి?" అంటూ అధిష్టానం ముందు తమ వాదన వినిపిస్తున్నారు. వీరికి టికెట్ దక్కకపోతే అది పార్టీ విజయావకాశాలను దెబ్బతీసే ప్రమాదం ఉందని కేడర్ లో చర్చ నడుస్తోంది.**కొత్త ముఖాల కోసం అన్వేషణ.. ట్విస్ట్ తప్పదా?**అయితే, రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించడం కష్టం. పాత నాయకుల మధ్య వర్గపోరు ఎక్కువగా ఉన్న చోట, పార్టీలు 'సేఫ్ గేమ్' ఆడేందుకు సిద్ధమవుతున్నాయి. యువతకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్న కొత్త ముఖాలను తెరపైకి తెచ్చే అవకాశం ఉంది. పాత వారి అనుభవం వర్సెస్ కొత్త వారి ఉత్సాహం.. ఈ రెండింటి మధ్య పార్టీలు ఎవరి వైపు మొగ్గు చూపుతాయన్నది ఇప్పుడు పెద్ద సస్పెన్స్. **నిర్ణయం ఎవరిది? గెలుపు ఎవరిది?**గ్రామాల్లో జరుగుతున్న రచ్చబండ ముచ్చట్ల ప్రకారం.. జనం ఇప్పుడు కేవలం పార్టీ జెండాను మాత్రమే కాకుండా, అభ్యర్థి గుణగణాలను, గతంలో వారు చేసిన సేవలను కూడా బేరీజు వేస్తున్నారు. ఓడిపోయిన వారికి మళ్ళీ అవకాశం ఇచ్చి 'సానుభూతి' పవనాలను వాడుకుంటారా? లేక కొత్త వారితో 'ప్రయోగం' చేస్తారా? అనేది తేలాలంటే మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే!మొత్తానికి మండల రాజకీయాల్లో 'గెలుపు గుర్రాల' వేట ఇప్పుడు కాక రేపుతోంది.

## అంగన్వాడి టీచర్లకు మొబైల్ ఫోన్లు అందజేత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు ఏప్రిల్ 20(విజన్ఆంధ్ర న్యూస్)మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం రోజున ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లకు మొబైల్ ఫోన్లు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి అందజేశారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ. పేరుకు వాళ్లు చేసే పోస్ట్చిన్నదైనా బాధ్యతలు మాత్రం పెద్దవన్నారు,ఆరు సంవత్సరాల లోపు బాల బాలికలను కన్నతల్లు లాగా కంటికి రెప్పలా చూసుకుంటున్నారని వారికి ప్రభుత్వం ఎంత చేసిన తక్కువేనన్నారు,అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి నేరుగా తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు, అనంతరం అంగన్వాడీ టీచర్లు ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్సుని సందర్శించి సొంతంగా తయారుచేసిన పౌష్టికాహార పదార్థాలను రుచి చూశారు, అనంతరం విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేశారు, ఈ కార్యక్రమంలో. సర్పంచ్ పాలకూరి రమాదేవి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అంగన్వాడీ టీచర్లు, తదితరులు, పాల్గొన్నారు.

## మౌలిక వసతుల రూపకల్పనకు కృషి




నూతనకల్..ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర)గ్రామంలోని మౌలిక వసతుల రూపకల్పనకు కృషి చేస్తామని సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, కొలగాని శంకర్,మాదిరెడ్డి క్రాంతి,వీరబోయిన వెంకన్న,బత్తిని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిధులను కాజేసే కుట్ర పై.. గ్రామ ప్రజల ఆగ్రహం



శాలిగౌరారం, ఏప్రిల్ 20, (విజన్ ఆంధ్ర)నిధులను కాజేసే కుట్ర పై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన మండల పరిధిలోని అంబారిపేట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం..ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి..అరకొర పనులు చేసి ఉపాధి హామీ ద్వారా మంజూరైన నిధులను సదరు గుత్తేదార్ కాజేసే కుట్ర చేస్తున్నారని గ్రామ ప్రజలు విలేకరుల సమావేశంలో తెలిపారు.వివరాలోకి వెళ్తే అంబర్పేట నుండి చిత్తలూరు లింకు రోడ్డుకు ఉపాధి హామీ ద్వారా 20 లక్షల రూపాయలు మంజూరైనాయి.మంజూరైన నిధులతో చేసే పనులను ఒక భాగం చిత్తలూరు గ్రామానికి చెందిన గుత్తేదార్ , మిగిలిన సగభాగాన్ని అంబర్పేట కు చెందిన గుత్తేదార్ చేశారు. అయితే తుడిమిడి అడ్డరోడ్డు నుండి పాలెం రాములు బాయి వరకు వేసిన రోడ్డు నిబంధన ప్రకారం నాణ్యతతో చేశారు.కానీ అంబర్పేట అంబేద్కర్ విగ్రహం నుండి పాలెం రాములు బాయి వరకు వేసిన రోడ్డు అరకొరగా రెండు లక్షల రూపాయలతో నాణ్యత లేకుండా చేసి మిగిలిన ఎనిమిది లక్షలు కాజేసే కుట్ర చేస్తున్నారని గ్రామస్తుల ఆరోపణ. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్ డిఇ,ఏఈ లకు ఫిర్యాదు చేశామని గ్రామస్తులు తెలిపారు.ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి నాణ్యతతో కూడిన రోడ్డు వేసి ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని గ్రామ ప్రజలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకుడు తోట వినోద్ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా నాయకుడు తోట యాదగిరి, బిఆర్ఎస్ మండల నాయకుడు మొలుగూరి నరసింహ, లోడే వీరయ్య, చెలకాని పరమేష్, శివరాత్రి వెంకన్న, చిర్రబోయిన రవి, చెలకాని నరేష్, లింగాల నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహాలను తనిఖీ చేసిన అధికారులు



నూతనకల్..ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర)ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 20 నుండి 26 వరకు నిర్వహించే సంక్షేమ వారోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని వసతి గృహాలను మండల అధికారులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వసతి గృహాలలోని పారిశుద్ధ్య నిర్వహణ ను పరిశీలించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,విద్యార్థులకు ఎలాంటి వసతుల లేమి లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.అనంతరం మండల పరిధిలోని గుండ్ల సింగారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సునీత,తహసిల్దార్ శ్రీనివాసరావు,వసతి గృహాల వార్డెన్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి



చిట్యాల ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర);చిట్యాల మున్సిపాలిటీ శివారులో గల ఎర్రమాద రమణారెడ్డి మామిడి తోటలో పనిచేస్తున్న వ్యవసాయ కూలీ పనస కృష్ణ (52) గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మృతుడు గ్రా. కాలకోవా మ. మునగాల జి. సూర్యాపేట వాసి గత రెండు సంవత్సరాలుగా తన భార్య నీలమ్మతో కలిసి నివసిస్తూ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు ఇటీవల కాలంలో మద్యానికి బానిస కావడంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి ఈ క్రమంలో శనివారం నాడు ఇద్దరి మధ్య గొడవ జరగగా తన భార్య కుమార్తెతో కలిసి తన పుట్టింటికి వెళ్లడంతో మృతుడు మనస్థాపానికి గురై గడ్డి మందు సేవించడం జరిగింది. స్థానికులు వెనువెంటనే స్పందించి అంబులెన్స్ ద్వారా కామినేని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి సోదరుడు పనస వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

## ప్రజల అభ్యున్నతికి అంకితభావం నారా చంద్రబాబు నాయుడు జన్మదినం ఘనంగా నిర్వహణ"



నాగారం ఏప్రిల్ 20( విజన్ ఆంధ్ర)తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించాయి. ఈ సందర్భంగా టిడిపి పార్లమెంటు సెక్రెటరీ పులుసు శేఖర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.పులుసు శేఖర్ మాట్లాడుతూ, నారా చంద్రబాబు నాయుడు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి జీవితాన్ని అంకితం చేసిన మహానేత అని కొనియాడారు. ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాంకేతిక, పారిశ్రామిక రంగాల్లో విశేష పురోగతి సాధించిందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే నాయకుడిగా చంద్రబాబు ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు.ఈ వేడుకల్లో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ఆకార రమేష్ పాల్గొని కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో కలిసి జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు నాయకత్వం యువతకు స్ఫూర్తిదాయకమని, రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు.అలాగే, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, రైతులకు సాయం అందించడం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అనేక రంగాల్లో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిడిపి కార్యకర్తలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు సహాయం అందించారు.పులుసు శేఖర్ పిలుపునిచ్చిన మేరకు పార్టీ శ్రేణులు ప్రజలకు సేవ చేయాలని సంకల్పించాయి. జన్మదిన వేడుకలు ఉత్సాహంగా, క్రమశిక్షణతో నిర్వహించబడ్డాయి.

## ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 20 విజన్ ఆంధ్ర: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన సందర్భంగా మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అవ్వారి సుబ్బారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఉమ్మడి చిత్తూరు జిల్లా మారుమూల గ్రామం నారావారిపల్లెలో జన్మించి విద్యార్థి నాయకుడిగా ఎదిగి ప్రపంచంలోనే గొప్ప రాజకీయ నాయకుడిగా ప్రశంసలు అందుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కంప్యూటర్ల హవా నడుస్తున్న రోజుల్లో ప్రపంచాన్ని శాసించేది ఐటి రంగమేనని గుర్తించి ఆ దిశగా అడుగులు వేసి హైదరాబాదుని ఐటీ హబ్ గా మార్చిన నాయకుడు చంద్రబాబు. ఆ రోజుల్లో కంప్యూటర్లు కూడు పెడతాయా అని విపక్ష నేతలు హేళన చేసిన కూడా వారి విమర్శలకు వెరవకుండా ముందడుగు వేయబట్టే ఈరోజు హైదరాబాద్ హైటెక్ సిటీగా ప్రపంచంలో నిలవగలిగింది .ఇప్పుడు అమరావతిని కూడా హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేసి క్వాంటం కంప్యూటర్ హబ్ గా తీర్చిదిద్ది అమరావతిని ప్రపంచంలోనే అత్యాధునిక నగరంగా నిలపాలని ఆశించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు కొలను వేణుగోపాల్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల పరిశీలనలు గుమ్మడి అంజిరెడ్డి, పాల్గొని నారా చంద్రబాబునాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజలకు ఇలాగే సుపరిపాలన అందివ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రెటరీ కాటేపల్లి వెంకటేశం గౌడ్ ,బొడ్డుపల్లి అంజయ్య, వావిళ్ళ సత్తయ్య ,రేణుక ,ముత్యాల బిక్షపతి, మొగుదాల రాములు,నీళ్ల జంగయ్య ,బొల్లేపల్లి భగవంతు, జనార్దన్ రెడ్డి ,అనుముల చెన్నయ్య ,ముత్యాల నరసింహ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## డబుల్ రోడ్డు మంజూరు చేయాలని ప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి



శాలిగౌరారం, ఏప్రిల్ 20, (విజన్ ఆంధ్ర)నార్కట్పల్లి మండలం అమ్మనబోలు నుండి శాలిగౌరారం మండలంలోని రామంజపురం, గురజాల, తుడిమిడి ,చితలూరు, వంగమర్తి గ్రామాల వరకు డబుల్ రోడ్డును మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గూని వెంకటయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గత 20 సంవత్సరాల నుండి సరైన రోడ్డు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,నూతన డబుల్ రోడ్డు వేసినట్లయితే మోత్కూరు, అడ్డగూడూరు, శాలిగౌరారం, అర్వపల్లి మండలాల ప్రజలకు రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు.గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రోడ్లను పట్టించుకున్న నాధుడే లేడని, కమిషన్ల కోసం పనిచేశారు తప్ప ప్రజల కోసం పనిచేయలేదని అన్నారు.ఈ విషయంపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని నూతన రోడ్డును మంజూరు చేసినట్లయితే శాలిగౌరారం మండలం మరింత అభివృద్ధి సాధిస్తుందని ప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి చేశారు.

## "అక్షయ తృతీయ సందర్భంగా స్కోప్ సంస్థ జిల్లా యంత్రాంగంతో కలిసి బాల్య వివాహాల నివారణకు "విజిలెన్స్ డే" ను నిర్వహించింది"



సంగారెడ్డి, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నివారణ కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థ స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) అక్షయ తృతీయ సందర్భంగా విజిలెన్స్ డేను నిర్వహించింది. బాల్య వివాహ నిరోధక అధికారులైన సి ఎం పి ఓ లు , ఆశా యూనిట్లు కూడా ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ, జిల్లాల వ్యాప్తంగా బాల్య వివాహాలను అరికట్టేందుకు తమ మద్దతును వ్యక్తం చేశాయి.స్కోప్, జిల్లా యంత్రాంగం, పంచాయతీలు, పాఠశాలలు మరియు మత నాయకులతో కలిసి బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలను పాఠశాలలు, గ్రామాలు, పంచాయతీల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా వేలాది మంది ప్రజలకు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రమాణాలు చేయించారు. ముఖ్యంగా అక్షయ తృతీయ వంటి శుభదినాలు, వివాహాల సీజన్లలో ప్రత్యేక నిరోధక చర్యలను ప్రభుత్వం, యంత్రాంగం సహకారంతో చేపడుతోంది. స్కోప్ సంస్థ, దేశవ్యాప్తంగా 250కి పైగా సంస్థలతో కలిసి పనిచేస్తున్న జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె ఆర్ సి) నెట్వర్క్లో భాగస్వామి సంస్థగా ఉంది.ఈ ప్రచార కార్యక్రమాల విజయంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ స్కోప్ ఎన్ జి ఓ డైరెక్టర్ డా. బండి సాయన్న మాట్లాడుతూ, "బాల్య వివాహం ఒక తీవ్రమైన నేరం. అక్షయ తృతీయ వంటి శుభ సందర్భాల పేరుతో లేదా మతపరమైన కారణాలతో దీనిని సమర్థించలేము. జిల్లా యంత్రాంగం, పౌర సమాజ సంస్థల అప్రమత్తత వల్ల ఈ రోజున జరిగే బాల్య వివాహాల సంఖ్య గణనీయంగా తగ్గింది. అయితే ఈ ఆచారాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉంది" అన్నారు.ఇంకా ఆయన మాట్లాడుతూ, కొన్ని సంవత్సరాల క్రితం వరకు బాల్య వివాహం బాల్య వివాహ నిరోధక చట్టం (పి సి ఎం ఏ), 2006 ప్రకారం శిక్షార్హమైన నేరమని చాలా మందికి తెలియదన్నారు. ఈ చట్టం ప్రకారం, ఇలాంటి వివాహాలలో పాల్గొనడం లేదా సేవలు అందించడం చేసిన వారిపై రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించవచ్చు. ఇందులో పెళ్లి కూతురు కుటుంబ సభ్యులు మాత్రమే కాకుండా, కేటరింగ్ సిబ్బంది, డెకరేటర్లు, స్వీట్లు తయారు చేసే వారు, పూల వ్యాపారులు, బ్యాండ్ కళాకారులు, ఫంక్షన్ హాల్ యజమానులు, అలాగే పెళ్లిని నిర్వహించే పూజారులు, మౌల్వీలు కూడా శిక్షార్హులుగా పరిగణించబడతారు. అయితే, ఇటీవల నిర్వహించిన విస్తృత అవగాహన కార్యక్రమాల వల్ల పరిస్థితి మెరుగుపడింది. ప్రజలు ఇప్పుడు బాల్య వివాహాల గురించి సమాచారం అందిస్తూ, ప్రభుత్వ యంత్రాంగం కూడా వెంటనే చర్యలు తీసుకుంటోంది. ఇది ఒక ముఖ్యమైన మార్పుగా భావించవచ్చు. 2030 కంటే ముందే ఈ జిల్లాలను బాల్య వివాహ రహితంగా మార్చగలమనే నమ్మకం వ్యక్తమవుతోంది.జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ, 250కి పైగా భాగస్వామి సంస్థలతో కలిసి దేశవ్యాప్తంగా 450కి పైగా జిల్లాల్లో బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రచారం నిర్వహిస్తోంది. ఇప్పటివరకు ఈ నెట్వర్క్ ఐదు లక్షలకు పైగా బాల్య వివాహాలను అడ్డుకుంది.

## గురుకుల పాఠశాలలో ఎంపీడీవో తనిఖీ



పెన్పహాడ్, ఏప్రిల్ 20( విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని దోస పహాడ్ మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ను సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జానయ్య సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'సంక్షేమ వారోత్సవాల'లో భాగంగా ఈ తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించిన ఆయన, విద్యార్థినులకు అందిస్తున్న ఆహార నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. వంటశాల, స్టోర్ రూమ్,పరిసరాల పరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూనే, విద్యార్థుల ఆరోగ్య విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ అలసత్వం వహించరాదని సిబ్బందిని ఆదేశించారు. మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని, నీటి వసతి,పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.సంక్షేమ వారోత్సవాల నేపథ్యంలో మండలంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని ఈ సందర్భంగా ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జానీ వర్మ, పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కో ఆప్షన్ మెంబర్ కు నామినేషన్ దాఖలు చేసిన పాటి మాధవరెడ్డి

చిట్యాల ఏప్రిల్ 20(విజన్ ఆంధ్ర);చిట్యాల మున్సిపాలిటీలో కోఆప్షన్ పదవికి రెండో వార్డుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పాటి మాధవరెడ్డి సోమవారం మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్ తో కలిసి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఆయనకు గతంలో చిట్యాల పంచాయతీ వార్డు సభ్యుడుగా పురపాలకవర్గంలో కోఆప్షన్ సభ్యుడిగా పనిచేసిన అనుభవం కలదు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్, జేర్రిపోతుల సత్యనారాయణ, కోనేటి ఎల్లయ్య,కాంగ్రెస్ నాయకులు వనమా వెంకటేశ్వర్లు, గుండెబోయిన సైదులు,రంగా వెంకటేశ్వర్లు,మేడిశెట్టి ఉమాశంకర్,బూరుగు కృష్ణయ్య, రెముదాల మధు,సిలువేరు శేఖర్, రావుల భాస్కర్ రెడ్డి,మెట్టు మనోహర్,కొల్లోజు శ్రీను,నిస్సార్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ జీవులను హింసిస్తే చట్టరీత్యా నేరం సెక్షన్ ఆఫీసర్ అశోక్ రెడ్డి





శాలిగౌరారం, ఏప్రిల్ 20, (విజన్ ఆంధ్ర)అటవీ పక్షులు, జంతువులను హింసిస్తే అటవీ చట్టం ప్రకారం నేరమని నకిరేకల్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అశోక్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజు నకిరేకల్, శాలిగౌరారం మండల పరిధిలోని మాదారం కలాన్,ఊట్కూరు గ్రామాలలోని చెరువులను సందర్శించారు.ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత వేసవిలో మంచినీటి కోసం వివిధ రకాల పక్షులు చెరువులలోకి వస్తుంటాయి. వాటిని ఎవరైనా పట్టే ప్రయత్నం చేయడం చట్టరిత్య నేరమని,ప్రకృతి సమతుల్యత కొరకు అటవీ సంపదను కాపాడవలసిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు ఎం నరసింహ, శిరీష, నల్లగొండ డివిజన్ టెక్నికల్ అసిస్టెంట్ గోపిశెట్టి గిరిబాబు పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు "చామల యాదగిరి రెడ్డి"



శాలిగౌరారం, ఏప్రిల్ 20, (విజన్ ఆంధ్ర)ప్రజా నాయకుడు, స్వాతంత్ర సమరయోధుడు కీర్తిశేషులు చామల యాదగిరి రెడ్డి ఎనిమిదవ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి,జిల్లా కార్యదర్శి గూని వెంకటయ్య,జిల్లా నాయకులు చింత ధనుంజయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా పార్టీ కోసం ఎనలేని కృషి చేశాడని, మాజీ సర్పంచ్ గా,నల్గొండ టాకా చైర్మన్ గా,నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా,సింగిల్ విండో చైర్మన్ గా,మూడు పర్యాయాలుగా ఉమ్మడి శాలిగౌరారం సర్పంచ్ గా పనిచేసి,శాలిగౌరారం ప్రాజెక్ట్ అభివృద్ధి కోసం విశేష కృషి చేసారని అన్నారు.చామల యాదగిరి రెడ్డి చేసిన సేవలను గుర్తించుకొని ప్రతి సంవత్సరం వర్ధంతిని, జయంతిని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చామల వెంకటరమణా రెడ్డి,నోముల జనార్ధన్,వేముల గోపినాథ్,బొల్లికొండ గణేష్,లాడంగి మహేష్,సర్పంచ్ లు ఇంద్రకంటి సుమలత –శ్రీనివాస్,వంగూరి కవిత –వెంకన్న,సంకటి లింగయ్య, కట్టంగూరి సురేందర్ రెడ్డి,తాటి పాముల పాపారాములు,పదాల రమేష్,కర్నాటి కృష్ణ,గండమళ్ళ నగేష్,బట్ట లక్ష్మణ్,కదారి అంజయ్య,గుత్త రవీందర్ రెడ్డి,గోదల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పుట్టినరోజు వేడుకలు



నార్కట్ పల్లి ఏప్రిల్20 (విజన్ ఆంధ్ర)నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య జన్మదినం సందర్భంగా నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పాల్గొని చిరుమర్తినీ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు పైలా శేఖర్ రెడ్డి గాదరి కిషోర్ నోముల భగత్ నాయకులు చెరుకు సుధాకర్, దూదిమెట్ల బాలరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రైతు సంఘం మూడవ మహాసభలను జయప్రదం చేయాలి



చిట్యాల ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర);భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈ నెల 23, 24, 25 వ తేదీ లలో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం 3 వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, ఉపాధ్యక్షులు అరూరి శ్రీను, ఐతరాజు నర్సింహా లు రైతులకు విజ్ఞప్తి చేశారు.చిట్యాల మండల కేంద్రంలో సోమవారం నాడు వారు మహాసభల కరపత్రాలు విడుదల చేశారు.రైతాంగ సమస్యల పై నిరంతరం పోరాడుతున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభలకు జాతీయ స్థాయి నాయకులు హాజరయ్యి ప్రసంగించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, కోనేటి రాములు,చొప్పరి మల్లేశం, పల్లపు పెంటయ్య, శివ కుమార్, నర్సింహా, శివ తదితరులు పాల్గొన్నారు.

# విష్ణుపురి కాలనీలో మురుగు నీరును మళ్లించండి

**- మున్సిపల్ కమిషనర్ కు విష్ణుపురికాలనీ వాసుల వినతి**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర ) : ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని విష్ణుపురి కాలనీలో నెలకొన్న మురుగు నీరును తొలగించాలని సోమవారం మున్సిపల్ కమీషనర్ కు విష్ణుపురి కాలనీ వాసులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.....భారత్ గార్డెన్ నుండి గాంధీనగర్, ఇతర కాలనీలల డ్రైనేజీ నీరు విష్ణు పురికాలనీలోకి వచ్చి చేరడంతో కాలనీ వాసులు నానా ఇబ్బందులూ పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైనేజీ నీరు విష్ణుపురి కాలనీలోకి వచ్చి చేరడంతో పందులు, దోమలతో, వాసనతో ఉండలేకపోతున్నామని వాపోయారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి కాలనీలోకి వచ్చే మురుగు నీటిని మళ్లించి, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. డ్రైనేజీని ఏర్పాటు చేసి కాలనీ వాసులకు ఉపశమనం కల్పించాలని కోరారు. దీనికి కమీషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో విష్ణుపురి కాలనీ వాసులు మహేందర్, లింగమయ్య, సేవ్యానాయక్, గణేష్, తదితరులున్నారు.

# ప్రజలు నేరుగా పోలీసులను సంప్రదించాలి.

**- 14 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్.**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ( విజన్ ఆంధ్ర): ఎప్రిల్ 20 పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటి ల్ ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు సూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి వచ్చిన 14 అర్జీలలో భూమికి సంబంధించిన అర్జీలు 04, తగు న్యాయం సంబంధించిన అర్జీలు 08, భార్య భర్తల పంచాయతీ 02 ,లను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని తెలియపరిచి పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందం పోలీసుల సేవల్ని ఉపయోగించుకోవాలని,వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తెలియజేశారు.

# మహాత్మా బసవ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్20(విజన్ ఆంధ్ర); జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వెనుకబడిన కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా బసవ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వారి చిత్రపటానికి పూల మాల వేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా బసవ గారి జీవితం, సూత్రాలు సమాజానికి మార్గదర్శకమని తెలిపారు.సమానత్వం, సామాజిక న్యాయం, నైతిక విలువలను ప్రోత్సహించిన ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమన్నారు. ప్రతి ఒక్కరూ మహాత్మా బసవ గారి ఆదర్శాలను ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.యువత ఆయన సందేశాలను గ్రహించి బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై వి గణేష్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు కృతజ్ఞతలు

**- డాక్టర్ కే.వీ. కృష్ణారావు**



ఖమ్మం , ఏప్రిల్ 20 ( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (రిజిస్టర్డ్) సంఘం పిలుపుమేరకు ఖమ్మం జిల్లా నుండి వెళ్లి సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఉద్యమకారునికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలను తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కే.వీ.కృష్ణారావు , ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య తెలిపారు .

**కల్వకుంట్ల కవిత కు ప్రత్యేక కృతజ్ఞతలు**

సెక్రటేరియట్ ముట్టడికి వెళ్లిన తెలంగాణ ఉద్యమకారును హైదరాబాదులో పోలీసులు అరెస్టు చేసి మెహిదీపట్నం పోలీస్ స్టేషన్ లో ఉంచారని తెలుసుకొని పరామర్శించడనికి వచ్చిన శ్రీమతి కల్వకుంట్ల కవిత కు తెలంగాణ ఉద్యమకారుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కే.వీ. కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు . లేని పక్షంలో ప్రజా ప్రతినిధులను అడుగు అడుగున నిలదీయావలసి వస్తుందని హెచ్చరించారు . ముందు ముందు ఇలాగే ఉద్యమకారులు సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు బచ్చల పద్మాచారి , నెలవెల్లి వెంకటేశ్వరావు , భుక్య శ్రీనివాస్ నాయక్ , గొట్టిపర్తి శ్రీనివాస్ , మల్లెబోయిన వెంకయ్య , బొమ్మ పరశురామ్ తదితరులు పాల్గొన్నారు .

# సంక్షేమ వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాలి ..

**- జిల్లా సంక్షేమ శాఖ అధికారి నదీమ్**



అసిఫాబాద్ ( విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 20, 2026:ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సంక్షేమ వారంలో సంక్షేమ వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి నదీమ్ అన్నారు. సోమవారం జిల్లాలోని షెడ్యూల కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న గురుకులాలు, వసతి గృహాలను సందర్శించి పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ సంక్షేమ వారంలో భాగంగా సంక్షేమ వసతి గృహాలను వంటశాల, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక డ్రైవ్ సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని 108 వసతి గృహాలు, గురుకులాలలో ఒకరి చొప్పున ప్రత్యేక అధికారిని నియమించడం జరిగినదని, విద్యార్థినులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి శుభ్రతతో పాటు పోషక విలువలు కలిగి ఉండేలా ఆహారాన్ని సిద్ధం చేయాలని, పరిసరాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. సంక్షేమవారం కార్యక్రమంలో భాగంగా వసతి గృహాలు, గురుకులాలను పర్యవేక్షించి స్పష్టమైన వివరాలతో నివేదికలు సమర్పించాలని, తదనగుణంగా ప్రత్యేక అధికారులు శుభ్రత కార్యక్రమాలను పర్యవేక్షించాలని తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20,(విజన్ ఆంధ్ర) : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం నార్వాయిపేట గ్రామానికి చెందిన కైరత్ పాషా తమ తాతల నుండి వారసత్వంగా వస్తున్న భూమిని కొందరు అక్రమంగా మార్చి పట్టా చేసుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన సాయిని శ్రీనివాస్ తనకు హాజీపూర్ మండలం దొనబండ గ్రామ శివారులో గల భూమి వివరాలను భూ భారతి పోర్టల్ లో నవీకరించి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం బోయపల్లి గ్రామానికి చెందిన ఎలిగేటి సాయికుమార్ తమ తాతల నుండి వారసత్వంగా వస్తున్న భూమిని తమకు ఎలాంటి సమాచారం లేకుండా కొందరు విక్రయించారని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నెపల్లి మండలం సాలిగాం గ్రామానికి చెందిన తాళ్లపల్లి నరేష్ తాను రిజిస్టర్ డాక్యుమెంట్ ద్వారా కొనుగోలు చేసిన భూమిని తన పేరిట ఆన్లైన్ లో నమోదు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండల కేంద్రానికి చెందిన గుండా రవీందర్ తల్లితండ్రుల పోషణ చట్టం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగి అయినా తన కుమారుని నుండి ప్రతినెల నగదు ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కొత్త మాధవి, కొత్త కిరణ్ మానసిక దివ్యాంగులు అయిన తమకు పెన్షన్ ఇప్పించాలని వేరువేరుగా కోరుతూ అర్జీలు సమర్పించారు. మంచిర్యాల పట్టణం తిలక్ నగర్ కు చెందిన లింగన్నపేట సత్యనారాయణ తనకు వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం పోతపల్లి గ్రామానికి చెందిన ఆవునూరి రాయలింగు తనకు గల భూమి ప్రభుత్వ రికార్డులలో తప్పిపోయినదని, నమోదు చేసి పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్20(విజన్ ఆంధ్ర); ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణలో భాగంగా సంక్షేమ వారం మొదటి రోజున జిల్లా కలెక్టర్ డా. సత్య శారద నల్లబెల్లి మండలం, మూడు చెక్కలపల్లి గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, వసతి, ఆహార నాణ్యత, విద్యా బోధన వంటి అంశాలను పరిశీలించారు. పిల్లల ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయించాలని హెడ్మాస్టర్ కు సూచించడమైనది. విద్యార్థినుల డార్మెంటరీ హాలును సందర్శించి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని , అదేవిధంగా మరుగుదొడ్లు బాత్రూం లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని ఈ సందర్భంగా సూచించారు. కూరగాయలు, వంట దినుసులు, కిచెన్,డైనింగ్ హాలును పరిశీలించి పరిశుభ్రత తప్పని సరిగా పాటించాలని హాస్టల్ వార్డెన్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ 8,9వ తరగతి విద్యార్థినులకు మోటివేషన్ క్లాస్ ,తో పాటు ఎలాంటి ఆహారపు అలవాట్లు, ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ ఆలైవ్ కార్యక్రమం పూర్తి అయిందని, అందులో డ్రైవింగ్ లో పాటించవలసిన జాగ్రత్తలు..సురక్షిత ప్రయాణం పై మీ తల్లి దండ్రులకు ఉత్తరం ద్వారా జాగ్రత్తలు తెలుపాలని, తద్వారా ప్రమాదాలను నివారించగలమని పేర్కొన్నారు. అనంతరం సంబంధిత స్కూల్ యాజమాన్యం, అధికారులతో సమీక్ష నిర్వహించి, పాఠశాలలో మౌలిక వసతులను మెరుగుపరచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సంక్షేమ శాఖలు మరింత శ్రద్ధతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, నల్లబెల్లి తహసిల్దార్ కృష్ణా, సర్పంచ్, ప్రిన్సిపల్ ఎం శ్రీనివాస్, వార్డెన్ స్వరూప, సంబంధిత శాఖలఅధికారులు,టీచర్లు పాల్గొన్నారు.

# ఆర్క హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం

**- ఏప్రిల్ 26న చింతకానిలో మూడు విభాగాల నిపుణులతో సేవలు**

చింతకాని, ఏప్రిల్ 20: విజన్ ఆంధ్ర : చింతకాని గ్రామ ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా ఆర్క హాస్పిటల్ ఆధ్వర్యంలో గాయాల చికిత్స, అత్యవసర వైద్యం, బహుళ ప్రత్యేక వైద్య సేవలతో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. గ్రామ సర్పంచ్ కీలారు మనోహర్‌బాబు సహకారంతో ఈనెల 26వ తేదీ ఆదివారం చింతకాని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం నుంచి ఈ మెగా ఉచిత వైద్య శిబిరం జరగనుంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉన్నత స్థాయి వైద్యం అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో చెవి, ముక్కు & గొంతు, ఎముకలు & కీళ్ళు మరియు సాధారణ వైద్య విభాగాలకు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు ప్రత్యక్షంగా పరీక్షలు నిర్వహించి, ఉచితంగా వైద్య సలహాలు అందించనున్నారు. వైద్యులు ఆర్. రవికుమార్ చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులుగా సేవలు అందిస్తారు. చెవి నొప్పి, చెవిలో చీము, చెవిలో శబ్దం, కుహర వ్యాధి, అలర్జీ, ముక్కు బంద్, గొంతు నొప్పి, స్వరం మారడం, దగ్గు, గురక, తల తిరుగుడు, గళగ్రంథి సమస్య, ఉచిత ముక్కు & గొంతు అంతర్దర్శిని పరీక్షలు అవసరమైన వారికి చేస్తారు. వైద్యులు తక్కెళ్లపల్లి దుష్యంతరావు ఎముకలు మరియు కీళ్ళ శస్త్ర చికిత్సా నిపుణులుగా కీళ్ళ మార్పిడి, పునర్ కీళ్ళ మార్పిడి, కీళ్ళవాత వ్యాధి, నడుము నొప్పి, కీళ్ళ నొప్పులు, భుజము నొప్పి, ఎముక విరుగుడు శస్త్ర చికిత్స, సూక్ష్మ రంధ్ర కీలు శస్త్ర చికిత్స, పిల్లల ఎముకల వైద్య సేవలు అందిస్తారు. వైద్యులు కృష్ణసాగర్‌రెడ్డి సాధారణ వైద్య నిపుణులుగా వైరల్ జ్వరం, రక్త కణాల తగ్గుదల, విష ప్రభావ కేసులకు చికిత్స, రక్తపోటు, ఉబ్బసం, దగ్గు, రక్తహీనతకు చికిత్స, రక్తపోటు, మధుమేహం వాడకికి ప్రత్యేక చికిత్స, మూర్ఛ, పక్షవాతం, నరాల జబ్బులు వంటి వాటికి వైద్యం అందిస్తారు. శిబిరం వివరాలు: తేదీ 26 ఏప్రిల్ 2026, ఆదివారం ఉదయం నుంచి, వేదిక గ్రామ పంచాయతీ కార్యాలయం, చింతకాని గ్రామం & మండలం, ఖమ్మం జిల్లా. చింతకాని మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్యులు కోరారు. ఉచితంగా నిర్వహించే ఈ మెగా వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున తరలిరావాలని గ్రామ సర్పంచ్ పిలుపునిచ్చారు.

## కాళేశ్వరం గెస్ట్ హౌస్‌లో మంత్రులు, నేతలను మర్యాదపూర్వకంగా కలిసిన హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 ( విజన్ ఆంధ్ర ) : ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటన సందర్భంగా, కాళేశ్వరం గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర మంత్రులు మరియు కీలక నేతలను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ ) అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఈ భేటీలో హన్మకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు , మరియు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క , రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి , మరియు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో పార్టీ బలోపేతం మరియు ప్రస్తుత రాజకీయ పరిణామాలు, అభివృద్ధి పనులపై ఈ సందర్భంగా చర్చించారు.

## ఎడ్జ్ ఇంటెలిజెన్స్ ఛాలెంజ్ ఫైనల్ విజేతలను ప్రకటించిన సిలికాన్ ల్యాబ్స్



హైదరాబాద్, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర) : సురక్షితమైన, తెలివైన వైర్‌లెస్ టెక్నాలజీ రంగంలో అగ్రగామి సంస్థ సిలికాన్ ల్యాబ్స్, హైదరాబాద్‌లోని టి-హబ్‌లో నిర్వహించిన 'ఎడ్జ్ ఇంటెలిజెన్స్ ఛాలెంజ్' గ్రాండ్ ఫైనల్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు సిలికాన్ ల్యాబ్స్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ విభాగం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మనీష్ కోఠారి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు(ఎఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐఓటి) సంగమంలో వినూత్న ఆలోచనలు చేస్తున్న దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ వేదికపై తమ ప్రతిభను ప్రదర్శించినట్లు చెప్పారు. 2025 సెప్టెంబర్‌లో ఐఇఇఇతో భాగస్వామ్యంగా ప్రారంభించిన ఈ జాతీయ స్థాయి పోటీకి దేశ వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థల నుంచి 450కు పైగా దరఖాస్తులు వచ్చాయని అన్నారు. జ్యూరీ పరిశీలన అనంతరం విజేతలను ఈ విధంగా ప్రకటించారు. మొదటి స్థానం ట్రినోవా-స్టాన్లీ కాలేజ్, హైదరాబాద్, రెండో స్థానం ఆరా సెన్స్-బిట్స్, గోవా, మూడో స్థానం డ్యూయోఎక్స్- ఈశ్వర్ కాలేజ్, కోయంబత్తూరు, అదనంగా, సాంకేతిక ప్రతిభకు గుర్తింపుగా టెక్నికల్ ఎక్సలెన్స్ అవార్డు, సేఫ్ హేవెన్-మహీంద్రా యూనివర్సిటీ, హైదరాబాద్ సాధించినట్లు తెలిపారు.

## ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 20, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ మేడ్చల్-మల్కాజిగిరిజిల్లా ఆద్వర్యంలో సోమవారం శ్రీమహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ,మను చౌదరి జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీమహాత్మా బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమములో డి. విజయేందర్ రెడ్డి అదనపు కలెక్టర్ (రెవిన్యూ), ఆర్.ఎస్. చంద్రావతి, జిల్లారెవెన్యూఅధికారి, టి. ఝాన్సీరాణి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, సాంబశివరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, వినోద్ కుమార్ , జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి, ఇతర జిల్లా అధికారులు ఈకార్యక్రమములో పాల్గొని శ్రీమహాత్మా బసవేశ్వర సేవలను కొనియాడి ఘనంగా నివాళులు అర్పించారు.

# ప్రజావాణిలో 139 దరఖాస్తులు స్వీకరణ




వరంగల్ జిల్లా ప్రతినిధ ఏప్రిల్20(విజన్ ఆంధ్ర); సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డీఆర్ఓ విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీఓ సుమ లు పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కి మొత్తం 139 దరఖాస్తులు వచ్చాయని, అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 54, పీడీ హౌసింగ్‌కు 21, జీడబ్ల్యూఎంసీ (వరంగల్)కు 18 దరఖాస్తులు కాగా, మిగతా శాఖలకు సంబంధించినవి 46 దరఖాస్తులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. అందిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు ఎండార్స్ చేయడం జరిగిందని, వాటిని సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# గుండెపోటు వ్యాధిగ్రస్తుని ప్రాణాలు కాపాడిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు....

**- మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి. ఉషారాణి.**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఎప్రిల్ 20 జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఆదివారం అర్ధరాత్రి కోడేరు మండలం కేంద్రంకు చెందిన నరసింహా 45 సంవత్సరాల వ్యక్తికి గుండెపోటు రావడంతో ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి చికిత్స నిమిత్తంచేరుకున్నారు. రాత్రి ఒంటిగంట సమయంలో ప్రభుత్వ ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ వైద్యులు డాక్టర్ బి. సూర్యనారాయణ వైద్య బృందం డాక్టర్ మాచిపెద్ది మౌర్య విధులలో ఉండి రోగిని ప్రత్యేకంగా పలు ఆరోగ్య పరీక్షలతోపరిశీలించారు.అనంతరం అతనికి గుండెపోటు వచ్చిందని నిర్ధారించి జనరల్ ఫిజీషియన్ విభాగాది పతి డాక్టర్ సూర్య నారాయణ ఆయన సూచనల మేరకు వైద్యులు ప్రత్యేక వైద్యం త్రంబోలైసిస్ అందించారు. రోగికి ప్రత్యేకంగా 45వేల రూపాయల విలువగల టెనెక్టిప్లేస్ ఇంజక్షన్ ఇచ్చి అత్యవసర రోగి గుండెపోటు నివారణతో ప్రాణాలు కాపాడారు. ప్రభుత్వ వైద్యులు అందించిన సేవలకు ఈప్రాంతప్రజలు హర్షిస్తున్నారు. ఉన్నత చికిత్స నిమిత్తం ప్రత్యేక అంబులెన్స్ లో కార్డియాలజీ సేవలకు ఉస్మానియా ఆసుపత్రికి పంపించారు.ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ వైద్యులు డాక్టర్ మాచిపెద్ది మౌర్య, డాక్టర్ వంశీ,డాక్టర్ తన్మై, నర్సింగ్ అధికారులు స్వాతి,వెంకటమ్మ, హాలీమా ఉన్నారు.

# సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ఆధునిక అంబులెన్స్ సేవల ప్రారంభం



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర) : సింగరేణి కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులకు అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో అత్యాధునిక అవుట్‌సోర్స్ అంబులెన్స్ సేవలను ముఖ్య వైద్య అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎంఓ అంబులెన్స్‌ను ప్రారంభించి, అందులో ఏర్పాటు చేసిన వైద్య సదుపాయాలను పరిశీలించారు. ఈ అంబులెన్స్‌లో వెంటిలేటర్, మల్టీ-పారా మానిటర్, డీఫిబ్రిలేటర్, ఆక్సిజన్ సిలిండర్ల వంటి ఆధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయి. ఈ సేవల ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు తరలించే సమయంలో ప్రాణాపాయం తగ్గించే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. సింగరేణి యాజమాన్యం కార్మికుల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఈ అంబులెన్స్ ద్వారా క్రిటికల్ కేర్ అవసరమైన రోగులను వేగంగా మరియు సురక్షితంగా ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించడం సులభమవుతుందని సీఎంఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఉన్నతాధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మే 1వ తేదీన అక్రిడిటేషన్ల జారీకి చర్యలు

**- జిల్లా కలెక్టర్, అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ కె.హరిత**



విజన్ ఆంధ్ర ఆసిఫాబాద్ ఏప్రిల్ 20 : ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరిస్తూ ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందడంలో తమ వంతు పాత్ర పోషిస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ పరిష్కరించడంలో భాగస్వాములు అవుతున్న పాత్రికేయులకు మే 1వ తేదీ నుండి అక్రిడిటేషన్ కార్డుల జారీకి చర్యలు తీసుకుంటున్నామని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్, అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హత కలిగిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి ఈ నెల 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.